ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఫిబ్రవరి 2, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




## "నీటి వాటాల పంపకంపై
# త్రిసభ్య కమిటీదే

- కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టులు
- కృష్ణా బోర్డు ప్రాజెక్టుల నిర్వహణకు ఏపీ,తెలంగాణ అంగీకారం
- బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపోనెంట్స్‌లో 9 తెలంగాణ, 6 ఆంధ్రప్రదేశ్‌వి
- కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత పై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం
- "ఆపరేషన్ కోసం ఇరు రాష్ట్రాల నుంచి స్టాప్ కేటాయింపు
- వాటర్ కేటాయింపులపై త్రిసభ్య కమిటీ దే తుది నిర్ణయం

**హైదరాబాద్, వార్తమిర్రర్**

కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల ఆపరేషన్‌కు ఏపీ, తెలంగాణ అంగీకారం తెలిపాయి. హైదరాబాద్‌లో కృష్ణా రివర్ బోర్డు సమావేశం గురువారం జరిగింది. అనంతరం మీడియాతో ఏపీఈఎన్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపోనెంట్స్‌లో 9 తెలంగాణ, 6 ఆంధ్రప్రదేశ్‌వి

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు

- తెలంగాణలో నేటితో ముగిసిన సర్పంచ్‌ల పదవీకాలం
- ప్రత్యేక అధికారులను నియమిస్తూ పంచాయతీరాజ్ శాఖ జీవో జారీ
- తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018 సెక్షన్ 136 (3) కింద స్పెషల్ ఆఫీసర్ల నియామకం

# వచ్చే ఐదేళ్లు అభివృద్ధికి స్వర్ణయుగం

దేశంలో పర్యాటకరంగంలో కేంద్ర ప్రభుత్వం గణనీయమైన పెట్టుబడులు పెట్టనుందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు తన మధ్యంతర బడ్జెట్ 2024 ప్రసంగంలో తెలిపారు. కేంద్రపాలిత ప్రాంతం లక్షద్వీప్‌లో పర్యాటక రంగానికి సంబంధించి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## 2024 మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



- టూరిస్ట్ హబ్గా లక్షద్వీప్
- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్
- బడ్జెట్ లో ముఖ్యాంశాలు
- ఆదాయపన్ను వర్గాలకు లభించని ఊరట
- పర్యాటకరంగంలో కేంద్ర ప్రభుత్వం గణనీయమైన పెట్టుబడులు పెట్టనుందన్న నిర్మలా సీతారామన్
- లక్షద్వీప్‌లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి కృషి చేస్తామన్న కేంద్రమంత్రి
- దేశీయంగా పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తామన్న నిర్మలమ్మ

**న్యూఢిల్లీ, వార్తమిర్రర్**

నిర్మలమ్మ బడ్జెట్ లో ఆదాయపన్ను వర్గాలకు ఊరట లభించలేదు.. పన్ను స్లాబుల్లో ఎలాంటి మార్పులేదని బడ్జెట్ లో ప్రకటించారు. రూ. 7లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్నులేదని నిర్మలా సీతారామన్ తెలిపారు. టూరిస్ట్ హబ్గా లక్షద్వీప్. యువతకు ముద్ర యోజన ద్వారా రూ. 25 లక్షల కోట్ల రుణాలిచ్చాం..30 కోట్ల మంది మహిళలకు ముద్ర రుణాలు అందించాం. లక్ష కోట్లతో ప్రైవేట్ సెక్టార్కి కార్పస్ ఫండ్, 517 ప్రాంతాలకు కొత్త విమాన సర్వీసులు, 3 మేజర్ రైల్వే కారిడార్లు నిర్మాణం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు... భారతీయులు పెద్ద సంఖ్యలో వెళ్లే ద్వీపసమూహ దేశమైన మాల్దీవులతో దౌత్యపరమైన వివాదం తర్వాత చాలామంది భారతీయులు లక్షద్వీప్‌ను ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా చూస్తున్నారు. ఈ క్రమంలో మధ్యంతర బడ్జెట్‌లో పర్యాటక రంగానికి మరింత



## రాష్ట్రంలో ఝార్ఖండ్ ఎమ్మెల్యేల క్యాంపు

- ఝార్ఖండ్ రాజకీయ సంక్షోభం నేపథ్యంలో రంగంలోకి సీఎం రేవంత్ రెడ్డి!
- హేమంత్ సోరెన్ అరెస్ట్‌తో ఝార్ఖండ్‌లో రాజకీయ సంక్షోభం
- ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కోసం హైదరాబాద్‌కు తరలింపు
- ఏఐసీసీ సూచనల మేరకు క్యాంపును ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి

# రాష్ట్ర అభివృద్ధికి అండగా ఉంటాం

- సీఎం రేవంత్ రెడ్డితో న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు డైరెక్టర్ జనరల్ పాండియన్ భేటీ..
- తెలంగాణ అభివృద్ధికి అండగా ఉంటామని హామీ!
- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును చేపడతామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మూసీ రివర్ ఫ్రంట్ ఏరియాను అంతర్జాతీయస్థాయిలో నిర్మిస్తాం
- మెట్రో రైలు రెండో దశ సహా వివిధ ప్రాజెక్టులకు సహకరించాలన్న ముఖ్యమంత్రి
- తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన పాండియన్



**హైదరాబాద్, వార్తమిర్రర్**

రాష్ట్ర అభివృద్ధికి అండగా ఉంటామని న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు డైరెక్టర్ జనరల్ పాండియన్ అన్నారు. గురువారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్ ఏరియాను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మూసీ రివర్ ఫ్రంట్ ఏరియాను అంతర్జాతీయస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు వేశామన్నారు. నదిని సంరక్షిస్తూ, నదీ జలాలను సుస్థిరంగా ఉంచటం... దీని ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనం కలిగే విధంగా... ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దే విధంగా పనులు చేపడతామన్నారు. అలాగే మూసీ నది అభివృద్ధిలో పర్యావరణాన్ని కాపాడుతూ, కాలుష్యరహితంగా, సహజ వనరులకు విఘాతం కలగకుండా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.



## జ్ఞానవాపిలో 30 ఏళ్ల తర్వాత మొదలైన పూజలు

- వారణాసి కోర్టు తీర్పు వెలువరించిన మరుసటి రోజే పూజలు జరగడం గమనార్హం.
- వారం లోపు పూజలు ప్రారంభిస్తామని కాశీ విశ్వనాథుడి ట్రస్ట్ ప్రకటించినప్పటికీ.. సత్వరమే ఆ ఏర్పాట్లను పూర్తి చేసి పూజలు
- అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి భద్రతా ఏర్పాటు

# టైమ్ ఇద్దాం.. కాస్త ఓపిక!



- పొరపాటున కూడా ఇలా చేయొద్దు
- ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచన
- 'ప్రతిపక్షంలో ఉన్నామని ఎవరు అధైర్యపడొద్దు
- అందరూ ధైర్యంగా ఉండండి
- ప్రతిపక్షంలో ఉండటం తప్పేమీ కాదు
- కాంగ్రెస్ నేతల ట్రాప్‌లో ఎమ్మెల్యేలెవరూ పడొద్దు.
- జనాల్లోకి తప్పుడు సంకేతాలు పంపొద్దు!..

కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, వార్తమిర్రర్**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేంతా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూనే.. పార్లమెంట్ ఎన్నికలకు భయపడొద్దంటూ ధైర్యం చెప్పారాయన. తుంటి ఆపరేషన్ నుంచి కోలుకున్న కేసీఆర్ ఇవాళ(గురువారం) ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. అనంతరం నందినగర్ నివాసంలో అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలతో ముఖ్యనేతలతో ఆయన సమావేశం అయ్యారు. ఆ సమయంలో ఆయన



## పోయిన సెల్ ఫోన్లు రికవరీ

### ఐఎంఈఐ, లు, సిఈఐఆర్ అప్లికేషన్లతో దర్యాప్తు చేసి జప్తి

### స్టేషన్లో బాధితులకు ఫోన్లు అప్పగింత

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 1 గతంలో సెల్ ఫోన్ పోతే దానిపై ఆశలు వదిలేసుకోవాల్సిందే. వెంటనే సిమ్ బ్లాక్ చేసి కొత్త ఫోన్ కొనుక్కునేవారు బాధితులు. కానీ ఇప్పుడు సెల్ ఫోన్ రికవరీ అనేది సులభంగా మారింది. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి పోయిన సెల్ ఫోన్లను ఇట్టే పట్టేస్తున్నారు పోలీసులు. ఈ విషయంలో తెలంగాణ పోలీసులు నెంబర్-1 స్థానంలో ఉన్నారనే చెప్పాలి. ఇదే క్రమంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించబడిన, పోగొట్టుకున్న సెల్ ఫోన్ల బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోయిన ఫోన్ల యొక్క ఐ ఎం ఈ ఐ నెంబర్ లతో సీఈఐఆర్ అప్లికేషన్ లో ఎంట్రీ చేసి దర్యాప్తు చేయగా మొత్తం 15 విలువైన స్మార్ట్ ఫోన్లు రికవరీ చేయడం జరిగిందని, ఈ యొక్క సెల్ ఫోన్ ల విలువ 3,50,000 రూపాయల వరకు వరకు ఉంటాయని అంచనా. నిర్ధారణ చేసి బాధితులకు సెల్ ఫోన్ అందజేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. ఆంజనేయులు తెలిపారు. రికవరీ చేసిన వారిలో ఇబ్రహీంపట్నం క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, నగేష్, కోటేశ్వరరావు, బాబు రావు, శ్రీలత, కవిత, ఎస్ఐ. మారయ్య సిబ్బందికి సిఐ. ఆంజనేయులు అభినందనలు తెలిపారు



## తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ టీజీఎల్ఏ-711 క్యాలెండర్ ఆవిష్కరించిన ఇంటర్మీడియట్ విద్యాధికారి- రమణి

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి( డి ఐ ఈ ఓ ) రమణి చేతులమీదుగా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ టీజీఎల్ఏ -711 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను రాబోయే వార్షిక పరీక్షల నందు యాదాద్రి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో నడిపే విధంగా అధ్యాపకులు అందరూ సహకరించాలని ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడానికి, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని విద్యార్థులందరూ సరైన ప్రణాళికతో పరీక్షలకు సన్నద్ధమయ్యేటట్టుగా చేయాలని అధ్యాపకులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మెరుగు లింగయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి డి అశోక్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా నరసింహ , రాష్ట్ర కౌన్సిలర్లు మాలే వెంకట్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి ,అంతయ్య, డి ఆంజనేయులు, జిల్లా క్రియాశీలక కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పేకాట ఆడుతున్న 7 మంది వ్యక్తుల అరెస్టు

వార్త మిర్ర రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 1

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో ఒక ఇంటి బయట పేకాట ఆడుతున్న 7 మంది వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి రూ. 10,010/-స్వాధీనపరచుకోనైనది అని రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు.



## మహేశ్వరం మండల కేంద్రంలో మట్టి మాఫియా

### ఉప్పు గడ్డ తండా లో మహేశ్వరం జోన్ ఎస్ఓటి దాడులు

మహేశ్వరం ఫిబ్రవరి 1 (వార్త మిర్రర్ ప్రతినిది) : విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం తెల్లవారుజామున ఎస్ఓటి మహేశ్వరం మండలం మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పుగూడ గ్రామంలోని సర్వేనెంబర్ 306 లోని ప్రభుత్వ భూమి లో మట్టిని అక్రమంగా తవ్వుతున్న వ్యక్తులపై మహేశ్వరం ఎస్ ఓటిసిఐ,ఎస్ఐ రాజు. కానిస్టేబుల్స్ దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు 3.హిటచ్చిలు, 1.లారీ ట్రాలీ,7.కాళీ టిప్పర్లు,4.లోడ్ టిప్పర్లు 17.మొబైల్స్ ఒక బైక్ సీజ్ చేసిన ఎస్ ఓ టి పోలీసులు.అదుపులోకి తీసుకున్న నిందితులను మహేశ్వరం పోలీసులకు అప్పగించారు. అరెస్ట్ చేసినవారిలో పోతుల ప్రసాద్. మండల సందీప్. మునావత్ జయ నాయక్. మునావత్ సంతోష్.తోట సంజీవ. వాకాడ మణికంత. కలకొండ వాసుదేవ్.జటావత్ కిషన్. చింతకింది ప్రభాకర్ .కృష్ణ కుమార్ యాదవ్,మాల అంజి .ప్రదీప్ దాస్,మహమ్మద్ ఖదీర్. వినయ్ కుమార్ సింగ్. సురేందర్ సింగ్,రవీందర్ దాస్. బత్తుల మహేష్. గోవింద్,ప్రదీప్ రాకేష్ పాండా లని అదుపులో తీసుకున్న మహేశ్వరం జోన్ ఎస్ఓటి పోలీసులు,



## కాటేకార్ శ్రీనివాస్ పదవి విరమణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న (ఐ.ఎన్.టి.యు.సి) ఆర్టీసీ నాయకులు నేతికార్ శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిహయత్ నగర్ వన్ డిపోలో సెక్యూరిటీ ఆఫీసర్గా 36 సంవత్సరాలు పనిచేసిన పదవి విరమణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో( ఐ ఎన్ టి యు సి) ఆర్టీసీ నాయకులు నేతికార్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు-మమత, నేతికర్ వరుణ్ పాల్గొని కాటే కార్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు నేతికర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసీ డిపోలో సెక్యూరిటీ ఆఫీసర్ గా 36 సంవత్సరాలు ఆర్టీసీకి సేవ చేసిన కాటేకర్ శ్రీనివాస్ కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపానని చెప్పారు ( ఐ.ఎన్.టి.యు. సి) ఆర్టీసీ నాయకులు నేతి కార్ శ్రీనివాస్

## గ్రామా పంచాయతీలకు అధికారుల నియామకం

చిట్యాల వార్తా మిర్రర్:

చిట్యాల మండల గ్రామాల గ్రామపంచాయతీ సర్పంచ్ ల పదవీ కాలము మంగళవారం నాటి తో ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది.గురువారం నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంధి గ్రామాల వారీగా సుంకేనపల్లి గుండ్రంపల్లి గ్రామల ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ దశరథ నాయక్,వట్టిమర్తి వణిపాకల గ్రామాల ప్రత్యేక అధికారిగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరసింహ,నేరడ ఎలికట్టే గ్రామాల ప్రత్యేక అధికారి ఆర్ అండ్ బి ఏ ఈ సంతోష్ కుమార్, ఉరుమడ్ల తాళ్లవేల్లంల వేంబాయి గ్రామాల ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో బి.లాజర్, పెదకాపర్తి ఆరెగూడెం గ్రామాల ప్రత్యేక అధికారిగా ఎంపీ ఓ ఏ.పద్మ, చిన్న కాపర్తి బోయగుబ్బ గ్రామాల ప్రత్యేక అధికారిగా ఏవో పి గిరిబాబు,వెలిమినేడు పిట్టంపల్లి బొంగొనిచేర్వు గ్రామాల ప్రత్యేక అధికారిగా వెటర్నరీ వైద్యాధికారి జి అమరేందర్, ఏపూరు పేరపెల్లి గ్రామాల ప్రత్యేక అధికారిగా డిప్యూటీ తహసిల్దార్ రాగ్య నాయక్ నియమించడం జరిగింది.




## కార్మికుల హామీలను అమలు సిపిఎం

చిట్యాల వార్తా మిర్రర్:గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు.చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో గురువారం నాడు నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) దిమ్మె పై సంఘం నాయకులు మేడి శంకరయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న నగేష్ మాట్లాడుతూ కనీస వేతన చట్టాన్ని అమలు పరచటం లో పాలక పక్షాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.గ్రామ పంచాయతీ కార్మికులచే ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు మెట్టు నర్సింహా, పరమేష్, సర్పంచ్ బాబు, మాజీ సర్పంచ్ మైల యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు దుర్గయ్య, యాదయ్య, నర్సింహా పాల్గొన్నారు.



## వెలిమినేడు కల్లుగీతా కార్మిక సంఘం ప్రమాణ స్వీకారం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం కల్లుగీతా కార్మిక సంఘం ప్రమాణ స్వీకారం జరిగింది. అధికారుల సమక్షంలో గీతా కార్మిక సంఘం అధ్యక్షులుగా నాతి వెంకట్రామయ్య గౌడ్ , ఉపాధ్యక్షులుగా అంతటి స్వామి గౌడ్, కార్యదర్శిగా అంతటి అంజయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా కొంపల్లి వెంకటేష్ గౌడ్, మరియు డైరెక్టర్లుగా వీరమల్ల చంద్రయ్య గౌడ్, పబ్బు లింగస్వామి గౌడ్, నాతి కిష్టయ్య గౌడ్, చెరుకు లింగుస్వామి గౌడ్ మరియు లగ్గొని యాదగిరి గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదకు లక్షా యాభై వేల ఎల్ ఓ సి చెక్కు అందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్

వార్త మిర్రర్ మోత్కూర్ ఫిబ్రవరి 1

యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మోత్కూర్ మున్సిపాలిటీ సాయి నగర్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మల్యాల వీరాచారి ఇటీవల అనారోగ్యం కారణంగా డయాలసిస్ బారిన పడి పంజాగుట్టలోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు అతనికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఎల్ ఓ సి ద్వారా లక్షా యాభై వేల రూపాయల చెక్ ను అందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అందించారు.



## దేశవ్యాప్త గ్రామీణ బంద్ జయప్రదం చేయాలి

చిట్యాల వార్తా మిర్రర్: కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈ నెల 16 న జరిపే దేశ వ్యాప్త గ్రామీణ ( సమ్మె)బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల లో గురువారం నాడు స్థానిక రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతు కు మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సీఐటీయూ) సభ్యులు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) చిట్యాల అధ్యక్ష, కార్యదర్శి లు ఏళ్ల మారయ్య, కడగంచి నర్సింహా, సంఘం నాయకులు జడల మల్లేశం, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, నాగయ్య, సత్తయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం వేంబావి గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో తాళ్ల వెల్లంల, వేంబావి ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య నేత ఆధ్వర్యంలో గురువారం నాడు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నాతోపాటు సహకరించిన పాలకవర్గ సభ్యులకు గ్రామ ప్రజలకు రాజకీయాలకు అతీతంగా పని చేసినటువంటి అందరికీ తాళ్ల వెల్లంల మాజీ ఏకగ్రీవ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరము రైసింగ్ స్టార్ యూత్ సభ్యులు గజమాలతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అద్దెల లింగారెడ్డి, ఓర్సు శ్రీరాములు, పొనుగోటి పాండు రావు, మోటెలింగయ్య, బుచ్చయ్య వెంకన్న లింగయ్య,మల్లేష్ ప్రసాద్, గణేష్,ప్రశాంత్, భాస్కర్ రెడ్డి, గ్రామ ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర: ఎంపీపీ గుమ్మడి గాంధీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 01(వార్త మిర్రర్):

మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం, ప్రభుత్వ నిధులు చాలా అవసరమని అయితే ప్రతి గ్రామంలో కూడా నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషించేది కేవలం సర్పంచులు మాత్రమే అని ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకుని పినపాక మండలం లో గల 23 గ్రామ పంచాయతీల సర్పంచులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని రైతు వేదిక నందు ఏర్పాటు చేశారు. దీనికి ముందుగా అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసి లకు సమావేశం నిర్వహించి, సర్పంచులను ఘనంగా సత్కరించి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ కీలక పాత్ర పోషించారని సర్పంచులను కొనియాడారు.సర్పంచ్ ల కృషితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జానపద గాయకులు సిద్ధల హుస్సేన్ ఆధ్వర్యంలో సర్పంచ్ ల పదవీకాలంలో ఎదురయ్యే అనుభవాలు, వారి ఇబ్బందులు తదితర అంశాలపై ప్రత్యేకంగా జానపద గేయాన్ని ఆలపించగా అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు ఉప సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గస్థాయి పార్లమెంటరీ సమావేశాన్ని జయప్రదం చేయండి - పగడాల సతీష్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఫిబ్రవరి 01(వార్త మిర్రర్): పినపాక మండలం, ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని మెజారిటీ ఎంపీ స్థానాలను గెలవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కసరత్తు చేస్తుందని అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ స్థానాలలోని అసెంబ్లీ నియోజక వర్గాలలో బీఆర్ఎస్ పార్టీ సమావేశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 03 వ తారీకున మధ్యాహ్నం రెండు గంటలకు మణుగూరు లో పినపాక నియోజకవర్గ స్థాయి భారస పార్లమెంటరీ సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని భారాస నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడిగాంది, ఎంపీటీసీ చింతపంటి సత్యం , ఆత్మకమిటీ చైర్మన్ పటేల్ భద్రయ్య , బీఆర్ఎస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ కటకం గణేష్, పీఏసిఎస్ చైర్మన్ ముదునూరి రవి శేఖర్ వర్మ, పీఏసిఎస్ వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి , కోఆప్షన్ సభ్యులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి ఠాణా హవ్వల్దారుగా బీనమోని యాదయ్య



చింతపల్లి వార్తమిర్రర్,ఫిబ్రవరి1 చింతపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా యాదయ్య నూతనంగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరించి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని, పోలీసులంటే ప్రజలతో స్నేహభావంతో మెలిగే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గంజాయి, డ్రగ్స్, మట్కా, పేకాట, గుట్కా, అక్రమ మద్యం మొదలగు విషయాలలో కఠిన చర్యలు తీసుకుంటానని అక్రమాలకు, దొంగతనాలకు, ప్రజల స్వేచ్ఛకు హాని కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. భూమి, ప్లాట్ల, ఇండ్ల సమస్యలు ఏమైనా ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే నేరుగా స్టేషన్ కు చరవాణిలో సమాచారం అందివాలని తెలిపారు. అనంతరం నూతన ఎఐగా బాధ్యతలు స్వీకరించిన యాదయ్య కు చింతపల్లి పోలీస్ సిబ్బంది శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## బుగ్గారం పాలకవర్గం సేవలు మరువలేనివి
## బుగ్గారం మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 1:జిల్లా బుగ్గారం గ్రామపంచాయతీ పాలకవర్గం గత ఐదు సంవత్సరాలు ప్రజలకు వారు అందించిన సేవలు మరువలేనివని బుగ్గారం మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్ రహమాన్ అన్నారుఉప సర్పంచ్ నగునూరి రామకృష్ణ గౌడ్ వార్డు సభ్యులు పొన్నం శంకర్ గౌడ్ నక్క జితేందర్ నక్క పద్మ, జితేందర్ చెట్టు పెల్లి లతా ప్రభాకర్ భారతపు ప్రియాంక మహేష్ బొడ్డు సరోజనమ్మలను బుగ్గారం హనుమాన్ ఆలయంలో రహమాన్ గురువారం వారినిసన్మానించారు కార్యక్రమంలో రహమాన్ మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని తెలుపుతూ ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ప్రత్యేకంగా అభినందించారుఈ కార్యక్రమంలో యువ నాయకులు భారతపు గంగాధర్ మాదాస్ రాజు పరుమల సత్తన్న, దిండిగాల దేవన్న మొగిలి కిషన్ గంజి రమేష్ ఆనపురం నారాయణ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మాదిగ జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ గా దుబ్బయ్య



వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 1: ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాదిగ జేఏసీ ఇంచార్జ్ గా మెడపట్ల దుబ్బయ్యను నియమించారు ఇదివరకు మాదిగ జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన మెడపట్ల దుబ్బయ్య సమర్థవంతంగా పనిచేసినందుకే ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ గా నియమించినట్లు మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా.పిడమర్తి రవి నియామక పత్రంలో పేర్కొన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాదిగ జేఏసీ బలోపేతానికి కృషిచేయాలని సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల కరీంనగర్ జిల్లాల ఇంచార్జ్ లను సత్వరమే నియామకాలు చేపట్టాలని రాష్ట్ర అధ్యక్షులు పేర్కొన్నట్లు దుబ్బయ్య పేర్కొన్నారు ఎస్సి వర్గీకరణ సాధనకై ఈ నెల 5 6 తేదీలలో చేపట్టే చలో ఢిల్లీని విజయవంతం చేయాలని దుబ్బయ్య కోరారు తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు డా పిడమర్తి రవికి ఈ సందర్భంగా దుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు



## పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటా
## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి:ఫిబ్రవరి 1:పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా,డివిజన్,మండల పట్టణాల ప్రతినిధులు జగిత్యాల ఎమ్మెల్యే ను కలిసి తమ సమస్యలను వివరించారుఅనంతరం అసోసియేషన్ ముద్రించిన 2024 డైరీలను,క్యాలెండర్లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి దశ,మలి దశ ఉద్యమాల్లో కేసీఆర్ తో వెంట నడిచిన పెన్షనర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పీఆర్సీలో 43 శాతం పెంచిన విషయాన్ని గుర్తుచేశారుపెన్షనర్లకు 70 ఏళ్లకే ఖ్యా0టం పెన్షన్ అందించారన్నారు పెన్షనర్లకు ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతిపై ఆదాయపు పన్ను విధించడంపై పెన్షనర్స్ అసోసియేషన్ చేస్తున్న ఉద్యమాలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకొక పోవడము సరి కాదన్నారు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ పెన్షనర్స్ కు అన్ని విధాలుగా అండగా ఉంటామన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ జిల్లా ప్రధానకార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ ఆద్యక్షుడు పి సి.హన్మంత రెడ్డి ఉపాధ్యక్షుడు ఎం డియాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు సత్యనారాయణ మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ సంయుక్త కార్యదర్శి విట్ఠల్ జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి రాజేశ్వర్ కోశాధికారి నర్సయ్య జాయింట్ సెక్రటరీలు ఎం డి ఎక్బాల్ నారాయణ సయ్యద్ యూసుఫ్,హన్మాండ్లు మల్యాల్ అధ్యక్షుడు యాకూబ్ కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం ప్రతినిధులు దేవేందర్ రావు,కండ్లే గంగాధర్ గంగారెడ్డి మురళీదర్ జిల్లా వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు



## సాయి జీనియస్ హై స్కూల్ వీడ్కోలు వేడుకలు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 1 కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమయాన్ని వృధా చేయకుండా భవిష్యత్తులో అవసరమైన లక్ష్యాలను నిర్ణయించుకొని వాటి సాధన కోసం శక్తి వంతంగా కృషి చేయాలని సూచించారు. మరియు మార్చి నెలలో జరగబోయేపరీక్షలు ఉత్తమ ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్. చంద్రశేఖర్, పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలంటే ఏకాగ్రతతో చదవాలని సూచించారు. ఇట్టి సందర్భంగా సంస్కృత కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఇట్టి కార్యక్రమం ఉపాధ్యాయులు చౌకి సుధా,గణేష్,రమేష్,సురేష్,రాజేందర్, వసంత లక్ష్మిరాజ్యం ఇతరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం మార్కెట్
## కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని వినతి
### యువజన కాంగ్రెస్ శ్రేణులతో
### ఎమ్మెల్యేను కలిసి అధ్యక్షుడు మంకాల కరుణాకర్

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 1

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని గురువారం ఉదయం నియోజకవర్గ కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వినతిని విన్నవించిన ఇబ్రహీంపట్నం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంకాల కరుణాకర్. సానుకూలంగా స్పందించి తప్పకుండా పరిశీలిస్తానని మంకాల కరుణాకర్ కు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గా యువత కి అవకాశం ఇవ్వాలని, బడుగు బలహీన వర్గాల గొంతుకగా అన్నివిధాలు గా నేను అర్హుడిని అని నాకు అవకాశం కలిపించాలని ఇబ్రహీంపట్నం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంకాల కరుణాకర్ స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతి పత్రం అందించడం చడం జరిగింది.గతంలో ఎం ఆర్ ఆర్ యువసేన అధ్యక్షులు గా రెండు సార్లు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మల్ రెడ్డి రంగారెడ్డి వెంట నడుస్తూ ఏ ఎన్నికలు వచ్చినా మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపుకు నిరంతరం శ్రమించానన్నారు.ఈ మధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం పూర్తి స్థాయిలో యువత మద్దతు కూడకట్టడం జరిగిందని, ప్రభుత్వ నామినేట్ పదవులలో భాగంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ చైర్మన్ బాధ్యత ఈ సారి యువత పక్షాన దళిత బిడ్డగా అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ చిలుక మధుసూదన్ రెడ్డి,మాజీ జడ్పిటిసి పొట్టి ఐలయ్య, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ పాశం అశోక్ గౌడ్, కౌన్సిలర్ నీళ్ల భాను బాబు గౌడ్, ఉప సర్పంచ్ నరేందర్, ప్రేమకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ మహారాజ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు గోదల శ్రీనివాస్ రెడ్డి, హనుమండ్ల నరేందర్ , తాళ్ల కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మూర్తి జంగారెడ్డి, వార్డు మెంబర్స్ ఖానానాపురం శేఖర్, రాసురి ఐలయ్య, ఎడమ సురేందర్ రెడ్డి, పోరెడ్డి రామకృష్ణారెడ్డి, ఎం ఎన్ ఆర్ యువసేన అధ్యక్షుడు చింతపట్ల కిరణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోతులాపురం, గుడిమల్కాపురం గ్రామాల
## మధ్య ప్రమాదకరంగా మారిన రోడ్డు గుంతలు
### గడ్డం జలంధర్, కోతులాపురం గ్రామం



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :

2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు సర్వేల్ గ్రామం నుండి గుడిమల్కాపూర్ వరకు చాలా గుంతలు ఉండేవి, అయితే ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా సర్వేలు గ్రామం నుండి అల్లందేవిచెర్వు వరకు గుంతలు పూడ్చి తాత్కాలికంగా వేశారు. అయితే ఈ రోడ్డు గుడిమల్కాపూర్ వరకు వేసేది ఉండగా అల్లందేవిచెరువు వరకు రోడ్డు వేయడం జరిగింది. వాస్తవానికి కోతులాపురం మీదుగా గుడిమల్కాపూర్ వరకు వేయాల్సిన రోడ్డు ఇంకా వేయకుండా, చిన్నచిన్న గుంతలుగా ఉన్న వాటిని రోడ్డు మొత్తం తవ్వేసి ఈ ఫోటోలో కనపడుతున్న విధంగా అలాగే ఉంచారు. దానితో ఈ కంకర తేలిన గుంతలు బైక్ ,ఆటోలలో వెళ్లేవారికి చాలా ఇబ్బందికరంగా మారాయి. కోతులాపురం, గుడిమల్కాపురం గ్రామాల మధ్య ప్రమాదకరంగా రోడ్డు గుంతలు ఏర్పరచిన వారే గతంలో ఎక్కడి వరకు రోడ్డు వేశారో దాన్ని కొనసాగిస్తూ త్వరగా పూర్తి చేయాలని ఆ గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నాను. అలాగే వాహనాల రద్దీ దృష్ట్యా గుడిమల్కాపురం నుండి సర్వేలు వరకు డబుల్ రోడ్డు వేయాలని కోరుకుంటున్నాను..



## గుగ్గిళ్ల గ్రామ శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన ఎన్నిక
## అధ్యక్షులుగా కుంభం తిరుపతి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో గురువారం రోజున శ్రీ కృష్ణ యాదవ సంఘము ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.గ్రామ యాదవ సంఘం అధ్యక్షులుగా కుంభం తిరుపతి,ఉపాధ్యక్షులుగా దుర్యాని ఎల్లయ్య, సెక్రెటరీగా సీత కొమురయ్య ని గ్రామ సంఘ సభ్యులందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పైన నమ్మకంతో మాకు ఇచ్చిన పదవిని నమ్ముచేయకుండా సంఘము అభివృద్ధి బాటలో నడిపిస్తామని,నమ్మకంతో పదవి ఇచ్చిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘ సభ్యులు 34 మంది పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరలపై సందిగ్ధం.. జనవరి
## గడిచిన చేనేత సంఘాలకు ఆర్డర్ ఇవ్వని ప్రభుత్వం
### చేనేత కార్మికుల ఆకలి చావులను
### అరికట్టే ఉద్దేశంమే బతుకమ్మ చీరలకు శ్రీకారం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ చేనేత కార్మికుల ఆకలి చావులను అరికట్టే ఉద్దేశంతో కేసీఆర్ సర్కారు బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్రంలో 18 ఏండ్లు నిండిన ఆడపడుచులకు చేనేత చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2017 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా ఏటా సుమారు కోటి చీరలు మహిళలకు పంపిణీ చేస్తున్నారు. ఫలితంగా ఈ వృత్తిలో కొనసాగుతున్నవారికి జీవనభృతి లభించేది. ఈ చీరల కోసం ప్రభుత్వం ఏటా రూ.350 కోట్ల వరకు చేనేత సంఘాలకు చెల్లించేది. అంతేకాదు, గురుకులాలు, ఇతర ప్రభుత్వ వసతి గృహాలు, స్కూళ్లలో చదువుకునే పిల్లలు, పోలీస్‌శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల యూనిఫామ్స్ కూడా రాష్ట్రంలోని పాలిస్టర్ తయారీదారులనుంచి కొనుగోలు చేసేవారు. దీనికోసం మరో రూ.200 కోట్లకుపైగా ఖర్చుచేసేది. చీరలు, యూనిఫామ్స్ తయారీ కోసం చేనేత, పవర్‌లూమ్, పాలిస్టర్ వర్కర్లకు ప్రభుత్వం నుంచి ఏటా మొత్తంగా రూ.550 కోట్ల వరకు ఆర్డర్లు వచ్చేవి. ఏటా డిసెంబర్, జనవరిలోనే ఆర్డర్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం.. ఇంకా ఇవ్వలేదు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు ఉన్నట్టా.! లేనట్టా.!

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి
### బిఆర్ఎస్వి యాదాద్రి
### భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్:వరంగల్ , ఖమ్మం , నల్గొండ జిల్లాల పరిధిలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రుల ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని నవంబర్ 01 - 2020 వరకు డిగ్రీ పూర్తి చేసిన ప్రతీ పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన పట్టభద్రులు కూడా మీ మండల తహశీల్దార్ కార్యాలయంలో కావాల్సిన పత్రాలు సమర్పించి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఓటర్ గా నమోదు చేసుకోవడానికి కావలసిన పత్రాలు ఆధార్ కార్డు, డిగ్రీ ప్రొవిషనల్ సర్టిఫికెట్ జిరాక్స్, ఓటర్ ఐడి జిరాక్స్, పాస్ ఫోటో ముఖ్యంగా 2020 నవంబర్ 1 తేదీ నాటి కంటే ముందే డిగ్రీ పాస్ అయి ఉన్నవారే అర్హులని కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకొని తమ ఓటును సద్వినియోగించుకోవలని రాజకీయ పార్టీలు, నాయకులు , విద్యార్థి , యువజన సంఘాల ప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు.ఫిబ్రవరి 6 వ తేదీ వరకు ఓటు నమెదు దరఖాస్తు స్వీకరణ జరుగుతుందని తెలిపారు..



## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోసుపల్లి వీరేశ్ కుమార్

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 1 రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా బోసుపల్లి వీరేష్ కుమార్ నియామకమయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించిన బోసుపల్లికి తన ఉద్యమకాలంలో చేసిన సేవలను గుర్తించి గురువారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బోసుపల్లి వీరేశ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీటవేస్తుందని,పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంతో నిన్నటి, నేటి తెలంగాణ కండ్లకు కట్టే సాక్షాలని, ఈ జన్మలో సహకారం కాదనుకున్న తెలంగాణను చూసామని, తాము కలలుగన్న అభివృద్ధిని చూస్తామని బోసు పల్లి వీరేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ధర్మా రెడ్డి,భరత్ రెడ్డి,మడుపు వెంకటేష్,యాదయ్య,రాంరెడ్డి,జగన్మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి (మచందర్ రెడ్డి) ,నర్సింహ్మా,సురేందర్,శ్రీకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత
### స్ఫూర్తి కళాశాల చైర్మన్ - రాపర్తి సురేష్

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :

నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన బల్గూరి గోపి అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ ఆర్థిక సహాయం కంఠమహేశ్వర గుడి చైర్మన్ రాపర్తి కరుణాకర్, రాసాల వెంకటేష్చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర చైర్మన్ రాపర్తి కర్ణాకర్ గౌడ్ ,రాసాల వెంకటేష్ ,బాకారం నాగరాజు ,రాసాల ఆంజనేయులు, చిలువేరు శివ, బాకారం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## బల్గూరి గోపి మృతి బాధాకరం

## మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బల్గూరి గోపి అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి 5000 రూపాయలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మ%శీ%దుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, దూసరి వెంకటేష్ గౌడ్, ఉప్పల వెంకటేష్, ఉప్పల నాగరాజు, విడ%శీ% సాయి కిషోర్ నేత, బద్దుల విజయ్ యాదవ్, రేవనపల్లి గోపాల్,నేర్లకంటి మారయ్య, బల్గురి శివ, నవీన్, ఉష్కాగుల సాయిబాబా,మొగుదాల నవీన్, సూరపల్లి భాను ప్రకాష్, కొంశెట్టి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వడం న్యాయం

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాధగోని జంగయ్య గౌడ్



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 1 ఇబ్రహీంపట్నం గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేసిన అతి తక్కువ సమయంలో గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేస్తూ సమస్యలు తెలుసుకుంటూ శభాష్ ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకుంటున్న మల్ రెడ్డి రంగారెడ్డికిమంత్రి పదవి ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ అన్నారు.ఎన్నికల సమయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజలకు వాగ్దానం చేసిన ప్రకారంనేను గెలవగానే మీ సమస్యలు పరిష్కరిస్తా అని మాట ఇచ్చిన ఎమ్మెల్యే గ్రామాల్లో తిరుగుతూ ఎదురు వచ్చిన ప్రజలను దగ్గరకు పిలిచి మీకు ఏమి సమస్య ఉంది చెప్పండి అని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలతో దగ్గరకొచ్చి ఫిర్యాదులు ఇస్తున్న ప్రజల సమస్యలు అప్పటికప్పుడే అందుబాటులో ఉన్న అధికారులతో మాట్లాడి అధికారులు లేకున్నా ఫోన్లో మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరిస్తూ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేస్తున్న గొప్ప ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే ఇంత గొప్ప ఎమ్మెల్యేను నేను ఇప్పటివరకు చూడలేదన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చందడం ఖాయమన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పై దృష్టి సాధించి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మాధగోని కోరారు.



## కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే భువనగిరి ఎంపీగా గాని పట్టభద్రుల నియోజకవర్గానికి పోటీ చేస్తా లితీన్మార్ మల్లన్న

మిర్యాలగూడ, ఫిబ్రవరి 1:-( వార్త మిర్రర్) కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి గాని నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం నుంచైనా పోటి చేస్తానని కాంగ్రెస్ నేత తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశప్రజలను నమ్ముకుని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఉన్నారని, మోడీ ఐటి, సిబిఐ, ఈడిలను నమ్ముకుని ఎన్నికల్లోకి పోతున్నారని, మోడీ ఇండియా కూటమిలో అలజడి సృష్టించి, ఈడి, సిబిఐ, ఐటీ దాడులు చేయించి విపక్షం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు కూల్చడం, బెదిరించి బీహార్ లో నితీష్ కుమార్ ఎన్డిఏలో లొంగ దీసుకోవడం, ఝార?ండ్ సిఎం సొరెన్ ను అరెస్టు చేయడం తప్ప లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డ మాజీ సిఎం కెసిఆర్, మద్యం కేసులో ఉన్న కవిత ఈడీ, సిబిఐలకు కానరావడం లేదన్నారు. వారిపై దాడులు, విచారణ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మోడీ, కెసిఆర్ ఒకే గొంగడి కప్పుకుని మాట్లాడుకుంటారన్నారు. చీకటి దోస్తులకు ఓ న్యాయం, ప్రజాస్వామ్యవాదులకు ఒక న్యాయమని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికలకు బిఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకడం లేదని, నేడు బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మడం లేదన్నారు. అందుకే బిజెపిని గెలిపించేందుకు కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో కారు, పదహారు, మన సర్కారు అంటూ 9సీట్లు గెలిచిఎం చేశారని ఆయన ఏద్దేవా చేశారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకీ వస్తే నిరుద్యోగ నిర్మూలన, వైద్య, విద్య అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశంలో రాహుల్ గాంధీ చేస్తున్న న్యాయ్ యాత్ర కేంద్రంలో అధికారంలోకి తీసుకొస్తుందని, ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమనికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరిగిందని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కూడ న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, టిఅర్జున్, నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, బసవయ్య గౌడ, శంకర్ నాయక్. శ్రీనివాస్, షాగా జలంధర్ రెడ్డిలున్నారు.



## తరాలు మారిన.... యుగాలు

## గడిచిన చరిత్రలో గుర్తుండిపోయే సర్పంచ్లు మీరు

## మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ ఫిబ్రవరి 1 : సర్పంచుల పదవి కాలం ముగిసిన సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ గారి మానస పుత్రిక పల్లె ప్రగతి ఫలాలు పల్లెలకు చేర్చిన అభివృద్ధి యోధులు మీరు అన. నర్సరీలు, డంపింగ్ యార్డులు,పల్లె ప్రకృతి వనాలు,ట్రాలీలు,ట్యాంకర్లు,ట్రాక్టర్లు, వైకుంఠ దామాలు,క్రీడా ప్రాంగణాలు,రైతు వేదికలు,స్వచ్ఛ గ్రామాల సృష్టికర్తలు మీరు అని సకల సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాల భవిష్యత్తుకు బాటలు వేశారు.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా తీర్చిదిద్దారు.నేడు ఐదేళ్ల పదవి కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్న సర్పంచ్లకు,ఉప సర్పంచ్లకు,వార్డు సభ్యులకు అభినందనలు తెలిపారు .



## తార్నాకలో ఆకుల కస్తూరిబాయి సంస్మరణ కార్యక్రమం

## పేద మహిళలకు చీరలను పంపిణీ చేసిన ఆకుల శ్రీనివాస్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 1... తార్నాకకు చెందిన సీనియర్ నాయకులు ఆకుల నాగభూషణం సతీమణి కస్తూరిబాయి సంస్మరణ కార్యక్రమాన్ని తార్నాకలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం పలువురి పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె కుమారుడు ఆకుల శ్రీనివాస్, భర్త ఆకుల నాగభూషణం మాట్లాడుతూ తాము ప్రతి సంవత్సరం నిరుపేదలకు చీరలు పంపిణీ చేస్తామని అందులో ఎంతో ఆనందం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు చాడ సురేష్ రెడ్డి, సికింద్రాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా ఆకులు నాగభూషణం ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కస్తూరిబాయి జ్ఞాపకార్థం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మున్నూరు కాపు సంఘం నాయకులు మోహన్ తో పాటు పాల్గొన్నారు.



## శ్రీ మడేలేశ్వర స్వామి జయంతి పూజా

## కార్యక్రమాం నిర్వహించిన టిఆర్ఆర్ఎస్ నాయకులు

నల్లకుంట, వార్త మిర్రర్ :హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో గురువారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగ్ రావు ,రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహ ,హైదరాబాద్ సంయుక్త కార్యదర్శి తిప్పరాజు కృష్ణ, నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్లనర్వ శ్రీశైలం మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శి చౌలపల్లి ఆనంద్ హాజరై రజక కులదైవం ఐన శ్రీశ్రీశ్రీ మడివాల మాచిదేవుని చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు.రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగ్ రావు మాట్లాడుతూ దేశంలోని ప్రతి రజక కులస్తుల ఇంట్లో దేవుని గదిలో శ్రీ మడివాల మాచిదేవుని ఫోటో పెట్టి పూజించాలని కోరారు.రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూరజక కులస్తులపై ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసం తోషాలతో, విద్యాబుద్ధులు ప్రసాదించేలా దీవించాలని వేడు కున్నారు. హైదరాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి తిప్పరాజు కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీశ్రీశ్రీ మడెలేశ్వర స్వామి జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న రజక కులస్తులకు శుభాకాంక్షలు తెలియజేసారు.





## నాబిల్ కాలనీ ముంపునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## 6.50 రూపాయల నిధులతో ఎస్ ఎన్ డి పి నాలా పనులకు శంకుస్థాపన చేసిన

## మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

జల్పలీ ఫిబ్రవరి 1 వార్త మిర్రర్ ప్రతినిధి : మహేశ్వరం నియోజకవర్గం లోని జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని నభిల్ కాలనీవాసుల ముంపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎంతో కృషిచేసి నేడు ఆరు కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో ఎస్ ఎన్ డి పి నాలా రీ డిజైన్ చేసి అట్టి పనులకు శంకుస్థాపన చేసిన లిమాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి గారు.లిఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి నబీల్ కాలనీ నుండి 14 కాలనీ వాళ్లు ఈ సమస్యను అనుభవిస్తున్నారు ఇట్టి ముంపు నీటి సమస్య వల్ల ఎంతో కష్టాలు పడ్డారు జనజీవనం అస్తవ్యస్తమైపోయింది వీళ్ళ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం గతంలో కెసిఆర్ గారు ప్రతి చెరువు కింద ఎస్ ఎన్ డి పి నాలాలు నిర్మించాలని ఆదేశించడంతో అందులో భాగంగా నేడు నబిల్ కాలనీ నుండి గుర్రం చెరువు వరకు ఎస్ ఎన్ డి పి నాలా (బాక్స్ డ్రైన్) నిర్మించి ఇట్టి ముంపునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నేడు ఆరు కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి నేడు శంకుస్థాపన చేయడం జరిగింది.ఇట్టి పనులు త్వరితగతిని పూర్తి చేసి నాణ్యత పాటించి ప్రజలకి అందుబాటులో ఉంచాలని అధికారుల్ని ఆదేశించారు.ఇంత పెద్ద సమస్య రెండు సంవత్సరాలుగా అనుభవిస్తూ సమన్వయం పాటించి ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన వారందరికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, జలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వసంత మరియు డి ఈ అధికారులు మరియు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు నబిల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## గజ్వెల్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి ,ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి సహచర ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతి నిధులతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు

## రైతులను విస్మరించే విధంగా కేంద్ర బడ్జెట్... సికింద్రాబాద్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్



సికింద్రాబాద్,వార్త మిర్రర్ జనవరి 1... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులను విస్మరించే విధంగా ఉందని సికింద్రాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సికింద్రాబాద్ లో మాట్లాడుతూ ఆదాయ పరిమితి ఆశించిన స్థాయిలో పెంచకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం రైతులకు పిఎం కిసాన్ యోజన ద్వారా రూ.6000 నుంచి 9 వేలకు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని కానీ బడ్జెట్లో ఈ ప్రస్తావన ఎక్కడా రాలేదని ఎద్దేవా చేశారు. బడ్జెట్ మొత్తం మీదుగా పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలను విస్మరించే విధంగా ఉందని ఆరోపించారు.

## జి.హెచ్.ఎం.సి పాలకమండలి సమావేశం నిర్వహించాలని

## హై కోర్ట్ లో పిటిషన్ వేసిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్



వార్త మిర్రర్, మల్కాజ్గిరి:ప్రజాస్వామ్య దేశం లో కోర్టుల ద్వారా చట్ట సభలు నడపాల్సి రావడం బాధాకరమని,ఇది ప్రజాస్వామ్యం లో చీకటి రోజని మల్కాజ్గిరి డివిజన్ బిజెపి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జిహెచ్ఎంసిపాలక మండలి ఎన్నిక అయ్యి మూడేళ్లు కావొస్తున్నా 30 గంటలు కూడా ప్రజా సమస్యల పైన కౌన్సిల్ సమావేశంలో చర్చ జరగలేదని, చట్ట ప్రకారం ప్రతి మూడు నెలలకు కావాల్సిన పాలకమండలి సమావేశం కనీసం ఆరు నెలలకు కూడా కావట్లేదు అని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కేవలం ఏడు సమావేశాలు మాత్రమే తూ.తూ మంత్రం గానే జరిగాయాని శ్రవణ్ అన్నారు.కౌన్సిల్ లో చర్చించిన పనులు సైతం లోపబూయిష్టం గానే జరుగుతున్నాయని, గ్రేటర్ మేయర్, కమీషనర్లు సభలో అర్థవంతమైన చర్చలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఏ ఒక్క మీటింగ్ లో కూడా ఎజెండా పైన, పూర్తి స్థాయిలో సభ్యుల ప్రశ్నల పైన చర్చ జరగలేదని అన్నారు.గత మూడు నెలలుగా కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని మేయర్, కమిషనర్ల కు వినతి పత్రాలను ఇస్తున్నా ఫలితం శూన్యమని, సమావేశాలు నిర్వహిస్తే అన్ని విభాగలలోని భారీ అవీనితి బట్టబయలు అవుతుందనే భయం తోనే కౌన్సిల్ సమావేశం జరుపట్లేదని విమర్శించారు. కౌన్సిల్ సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని కోరుతూ హై కోర్ట్ లో గురువారం పిటిషన్ వేశామని పేర్కొన్నారు. ఇప్పటి నుండి అయినా సభ సజావుగా జరిగేలా చూడాలని, సమస్యల పై చర్చ జరిగేలా చూడాలని ఈ సందర్భంగా శ్రవణ్ ప్రభుత్వాన్ని కోరారు.



## కార్యకర్తలకు అండగా ఉంటాం

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి01:

బీ.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెలిమెడ లక్ష్మీనరసింహారావుమేడిపల్లి మండల కేంద్రంతో పాటు కట్లకుంట, తొంబ్రా రావుపేట్, గుండ్లపల్లి, పోరుమల్ల గ్రామాల్లో గురువారం రోజున పర్యటించారు.ఈ సందర్భంగా చల్మడ మాట్లాడుతూ కార్యకర్తలకు చేదో వాదోడుగా అండ ఉంటా నాన్ని ఏం అవసరం ఉన్న నన్ను సంప్రదించాలని, కార్యకర్తలు మనోధైర్యంతో ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలల్లో విఫలమవుతుందని ఆయన అన్నారు..! ఈ నెల 7 వ తేదీ నా వేములవాడ లో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు, వారి వెంట, ఎంపీటీసీ సభ్యులు, ఆయా గ్రామ సర్పంచులు, మాజీ పార్టీ అధ్యక్షుడు అంకం సాగర్, చేన్నమనేన్నీ అజిత్ రావు, అభిలాష్, సంపత్ కుమార్, గడ్డం నారాయణరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,నవీన్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు భూమరెడ్డి, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## గ్రామ సర్పంచ్ మరియు పాలక మండలికి

## పదవి విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెల్పిన

## యూత్ కాంగ్రెసు నాయకుడు ఎండీ యూనుస్ పాషా



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు పాలనలో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకోని తిమ్మాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు ఉంచాలని అహర్నిశలు కష్టపడి ఎన్నో ఆర్థిక ఓదుడుగలను ఎదుర్కొని చాకచక్యంతో ఆర్థిక నిధులను సమకూర్చుకొని తను చేయాలని నిర్ణయించుకున్న పనులన్నీ పూర్తి చేసుకున్న తిమ్మాపురం గ్రామ సర్పంచ్ కొమిరెల్లి రాంరెడ్డికి మరియు పాలకమండలి సభ్యులకు హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు అని తెల్పిన యూత్ కాంగ్రెసు నాయకుడు మహ్మద్ యూనుస్ పాషా.

## టు వీలర్ యూనియన్ నూతన మండల అధ్యక్షుని ఎన్నిక



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం ద్విచక్ర వాహనాల(టు వీలర్)మెకానిక్ యూనియన్ సమక్షంలో మండల అధ్యక్ష కార్యదర్శులుగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా వనం నరేష్, ఉపాధ్యక్షులుగా శ్యామల బిక్షపతి, కార్యదర్శిగా మాటూరు శంకర్, కోశాధికారిగా నరేష్,జాయింట్ సెక్రెటరీ కాంతాచారి, ఈ కార్యక్రమంలో జన్నాయికోడె స్వామి, అంజిరెడ్డి, నర్సిరెడ్డి, వెంకన్న మేస్త్రి,పాండు, సోమేష్,విజయ్,సోమేష్, అజయ్,మల్లేష్, మల్లారెడ్డి, నరేష్,అజయ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ సమావేశంలో సర్పంచినీ మరియు బిజెపి వార్డు మెంబర్లను సన్మానించిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కాశీనాథ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సర్పంచుల వీడ్కోలు సమావేశంలో ఆత్మకూరు సర్పంచ్ మరియు బిజెపి వార్డు మెంబర్లను సన్మానించిన జిల్లా కార్యవర్గ సభ్యుడు గజరాజు కాశీనాథ్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్, మజ్జిగ నరేష్ ,బబ్బురి శివలింగం గౌడ్, యాస వెంకట్ రెడ్డి, ఎలగందుల శీను, వార్డు మెంబర్లు బండారు సత్యనారాయణ, యాస విజయ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సందీప్ రెడ్డి యువసేన క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి చేతుల మీదుగా సందీప్ రెడ్డి యువసేన క్యాలెండర్ ఆవిష్కరించబడినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక జడ్పిటిసి బీరు మల్లయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పగిడిమర్రి వీరేశం , సాజిత్, డొప్ప వెంకటేష్ ,యాట కుమార్ , బచ్చు వెంకటేష్, ఆయుబ్, గోపి, గఫర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## చిరంజీవి ఎల్మినేటీ మాధవరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి కుమారుడు చిరంజీవి ఎల్మినేటీ మాధవ రెడ్డి(నాయనమ్మ మాజీ మంత్రి ఎల్మినేటీ ఉమా మాధవరెడ్డి, తాతయ్య కీ,,శే,, మాజీమంత్రి ఎల్మినేటీ మాధవరెడ్డి ల మనవడి) జన్మదినోత్సవం సందర్భంగా జడ్పీ చైర్మన్ రక్తదానం చేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి బీరు మల్లయ్య ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పగిడిమర్రి వీరేశం, సాజిత్ , డొప్ప వెంకటేష్, యాట కుమార్, బచ్చు వెంకటేష్, ఆయుబ్, గోపి, ఉస్మాన్ చౌదరి, గఫర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ తపాలా జీవిత భీమా మేళా ప్రారంభం

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి01
భీమారం పరిధిలోని తపాలా కార్యాలయంలో గ్రామీణ తపాలా జీవిత బీమా మేళా ను ప్రారంభించినట్లు పోస్ట్మాస్టర్ వేణు మాధవ శర్మ ఓ కార్యక్రమంలో తెలిపారు.చిన్న, పెద్ద మొత్తాలలో పొదుపు జీవితభిమాని ప్రారంభించాలని ప్రతి ఒక్కరిని కోరారు.పి ఎల్ ఐ, ఆర్ పి ఎల్ ఐ విద్యార్థులు, ఉద్యోగస్తులు పోస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కట్టుకోవాలి తెలిపారు.ఆర్ డి, ఎస్ బి, సుకన్య సమృద్ధి యోజన లాంటి చాలా అవకాశాలు తపాలా జీవిత భీమలో ఉన్నట్లు తెలిపారు. భీమారం పోస్ట్ ఆఫీస్ పరిధిలోని గ్రామాల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వేణు మాధవ శర్మ తెలిపారు.కార్యక్రమంలో భీమారం-కమ్మరిపేట గ్రామాల ఎంపీటీసీ పల్లి అర్జున్, మాజి సర్పంచ్ ఉత్కమ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చెక్కపెల్లి సంజీవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి: ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు

చేవెళ్ల: ఫిబ్రవరి 01: (వార్త మిర్రర్):
చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండని రాష్ట్ర ప్రోటోకాల్ పౌరసంబంధాలు, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీమ్ భరత్ సచివాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఎంపీ ఎన్నికలలో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వేణుగోపాలరావు సూచించినట్లు భీమ్ భరత్ తెలిపారు.

## 5 సంవత్సరాలపాటు గ్రామంలో సుపరిపాలన అందించిన సర్పంచ్ కి మరియు పాలక మండలి సభ్యులకి పదవి విరమణ శుభాకాంక్షలు




ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలపాటు గ్రామంలో సుపరిపాలన అందించి గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించిన గ్రామ సర్పంచ్ "కొమిరెల్లి రాంరెడ్డికి మరియు "పాలకమండలి" సభ్యులకు ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా హృదయపూర్వక వీడ్కోలు శుభాకాంక్షలు తెల్పిన రెడ్డి పరివార్ జిల్లా నాయకులు నోముల రవిందర్ రెడ్డి మరియు సరిత రెడ్డి తదితర నాయకులు.

## వేతన జీవులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్: టిఆర్టిఎఫ్



రంగారెడ్డి: శంకర్పల్లి :ఫిబ్రవరి1: (వార్త మిర్రర్ ):కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నూతనంగా ఒక్క వెసులుబాటు కూడా కల్పించలేదని, వేతన జీవులను పూర్తిగా నిరాశపర్చిందని టీఆర్టీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొమ్ము లోకేశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి జామ కుశాల్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పన్నుల విధానంలో 80సి, 80డి, ఇంటి అద్దె,విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపుజేయాలని మూడేళ్ళుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం లేదు బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని వారు కోరారు. ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము లోకేశ్వర్ అధ్యక్షుడు,జామ కుశాల్ కుమార్ ప్రధాన కార్యదర్శి. తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ సంఘం అభ్యర్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదన సవరణ చేయాలి తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ (టిర్టిఎఫ్)



రంగారెడ్డి: శంకర్పల్లి :ఫిబ్రవరి1:( వార్త మిర్రర్ ): కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నూతనంగా ఒక్క వెసులుబాటు కూడా కల్పించలేదని, వేతన జీవులను పూర్తిగా నిరాశపర్చిందని టీఆర్టీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొమ్ము లోకేశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి జామ కుశాల్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పన్నుల విధానంలో 80సి, 80డి, ఇంటి అద్దె,విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపుజేయాలని మూడేళ్ళుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం లేదు బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని వారు కోరారు. ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము లోకేశ్వర్ అధ్యక్షుడు,జామ కుశాల్ కుమార్ ప్రధాన కార్యదర్శి. తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ సంఘం అభ్యర్థులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్పంచ్ కు పాలకమండలి సభ్యులకు వీడుకోలు

వార్త మిర్రర్ ఆమనగల్ వెల్జాల్ గ్రామంలో రైతువేదిక లో సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గానికి 5 సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసిన సందర్భంగా ఘనంగా సన్మానానించడం జరిగింది. మరియు గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా సంగీతాశ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 5 సంవత్సరాల పదవీకాలంలో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరిగింది. సర్పంచ్ పదవిని ఒకభాద్యత గా నిర్వహించి గ్రామాని సస్యశ్యామలం చేశానని సర్పంచ్ పదవికే విరమణ కానీ ప్రజా సేవకు కాదని సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు.. అనంతరం బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ .శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, ఉప్ప సర్పంచ్ అజిజ్, పిఏ సిఎస్ వైస్ చైర్మన్ కున రవి,వార్డు సభ్యులు యదయ్య,శ్రీను,విజయ్ కుమార్,శ్రీరామ్,పెంటయ్య గౌడ్,జంగయ్య, అంజిరెడ్డి,రాజు,కార్యదర్శి శరత్ కుమార్,వివిధ గ్రామాల సర్పంచ్ లు లింగమ్మ దశరథ్ నాయక్, చంద్రయ్య,జోలం జయ్యమ్మ వెంకటయ్య ,విజయ్ కుమార్ రెడ్డి,ఈశ్వర్ నాయక్,రాములు,హైమావతి రామస్వామి,గ్రామ కో ఆప్షన్ లు వెంకట్ రెడ్డి,బుచ్చయ్య,గ్రామ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు. నరేందర్ గౌడ్,నాయకులు ,ప్రజాప్రతినిధులు,మీడియా మిత్రులు, అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్న శంకర్‌పల్లి బిఆర్ఎస్ నాయకుడు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 01: (వార్త మిర్రర్): మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడి ఎమ్మెల్యేగా గురువారం ప్రమాణస్వీకారం చేశారు. అందుకుగాను శంకర్‌పల్లి మండల బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రంగయ్య గారి శ్రీనివాస్ కెసిఆర్ త్వరగా కోలుకున్నందుకు తిరుమల శ్రీవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



## ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వృత్తి వ్యాపారస్తులు చెల్లించాలి: మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 01: (వార్త మిర్రర్): ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వృత్తి వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు చెల్లించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ అన్నారు. గురువారం మునిసిపల్ సిబ్బందితో కలిసి షాపు షాపు తిరుగుతూ వ్యాపారస్తుల దగ్గర ట్రేడ్ లైసెన్స్ ఫీజులను చెల్లించుకుని రసీదులను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య సంస్థలకు వర్తక లైసెన్స్ తప్పనిసరి అని అన్నారు. అయితే ఇప్పటికే లైసెన్స్ ఉంటే రెన్యువల్ చేసుకోవాలని కమిషనర్ సూచించారు. కమిషనర్ వెంట సానిటేషన్ ఇన్స్పెక్టర్ అశోక్, ఇంజనీర్ ఆనంద్, వార్డు అధికారులు నర్సింలు, సత్తయ్య, మహేందర్, బిల్ కలెక్టర్ మాణిక్యం, సానిటేషన్ అధికారులు రాములు, శాంతయ్య ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు నిధులు విడుదల

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 01:
వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మరియు భీమారం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ కింద సీసీ రోడ్లు,డ్రైనేజ్ నిర్మాణానికి అవసరమైన( 1.55 ) ఒక కోటి 55 లక్షల నిధులను విడుదల చేయడమైనది..



## సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి జానకిరామ్ రెడ్డి

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి01
సిద్దిపేట టాస్క్ ఫోర్స్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి జానకిరామ్ రెడ్డి గురువారం రోజున మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ని కలసి మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అనురాధ ఐపీఎస్ అభినందించి గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని,అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి టాస్క్ ఫోర్స్ కీలకంగా పాత్ర పోషించాలని సూచించారు.



## జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన సిరిపురం విద్యార్థులు

నడిగూడెం, ఫిబ్రవరి,01 వార్త మిర్రర్
సాంఘిక శాస్త్రంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపురం విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యలమర్తి శౌరి తెలిపారు.గురువారంనడిగూడెం మండల కేంద్రంలో గల కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ పరీక్షలో సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ,ద్వితీయ బహుమతులు సాధించారన్నారు. టాలెంట్ టెస్టులో విజేతలుగా నిలిచిన విద్యార్థులను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కనకం అక్షపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, ఉపాధ్యాయులు మోతిలాల్, ఉమావతి తదితరులు అభినందించారు.తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలవడం పట్ల గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామ పెద్దలు అభినందించారు....



## కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిత్వం సమర్పించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 : గురువారం రోజు గాంధీభవన్ లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేస్తున్న తనకు అవకాశం కల్పించాలని కోరుతూ టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి పార్టీ పరిశీలకులకు దరఖాస్తును సమర్పించడం జరిగింది.



## రైతు సంక్షేమ సేవ సేవా సంఘం కార్యనిర్వాహక అధ్యక్షునిగా వంగాల అశోక్ నియామకం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 1

యాదాద్రి భువనగిరి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షునిగా మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన వంగాల అశోక్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరులో నిర్వహించిన రైతు సంక్షేమ సేవా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయనను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వంగాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి రైతు క్రిమిసంహారక మందులు పిచికారి చేయకుండా సేంద్రియ పద్ధతి ద్వారా వ్యవసాయం చేసి అందరి ఆరోగ్యం కాపాడాలని రైతులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ , ఎబినేజర్ ,రైతు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కేతావత్ మహేందర్ నాయక్,ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మరియు వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పార్టీల కతీతంగా గ్రామం అభివృద్ధి చేశాము

### “కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు”

ఆత్మకూర్ (ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి01 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో వార్డు మెంబర్ల పదవి విరమణ పురస్కరించుకొని. కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు సోలిపురం నర్సింహా రెడ్డి,పెద్దగాని వెంకన్న, వస్తుపుల నిర్మలకి శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీల కతీతంగా గ్రామ అభివృద్ధి చేశాము పదవి ఉన్నను లేకపోయినను ప్రజలకు అందుబాటులో ఉంటాం.ప్రజాసేవ చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ తండ,నర్సింహా యూత్ అధ్యక్షులు,రవికుమార్ నాయకులు డీలర్ వెంకన్న, మచ్చగిరి,వెంకన్న,లింగయ్య, ఎల్లయ్య,రాజు,వెంకటేష్,రాజు,గోపినాథ్,నవీన్ మల్లేష్, నాగరాజ్, నవీన్,జావీద్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మొదుగుకుంట గ్రామంలో నూతన బస్ షెల్టర్ ప్రారంబించి, గ్రామ పంచాయతీ పాలక మండలి వీడ్కోలు సందర్భంగా ఘనంగా సన్మానం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొదుగుకుంట గ్రామంలో బుధవారం రోజు నూతన బస్ షెల్టర్ ప్రారంభించడం జరిగింది. తరువాత గ్రామపంచాయతీ పాలకమండలి వీడ్కోలు సమావేశంలొ పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా , సర్పంచ్ మామిడి లలిత మోహన్ రెడ్డి, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,కందడి ధశరథరెడ్డి ,ముద్దసాని సిద్దులు, బాషబోయిన పాపయ్య, కట్టెకోల హన్మంతు, వార్డు సభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాల కు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

వార్త మిర్రర్ మల్యాల ప్రతినిధి (ఫిబ్రవరి 1): మల్యాల మండలం నూకపల్లి ఆదర్శ పాఠశాల కు బస్సు సౌకర్యం కల్పించాలని ఆదర్శ పాఠశాల విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం సమర్పించారు. మండలంలోని మల్యాల, మానాల, తాటిపల్లి, తక్కళ్లపల్లి, లంబాడిపల్లి, సర్వాపూర్, బల్వంతాపూర్, మ్యాడంపల్లి గ్రామాల నుంచి దాదాపు 200 మంది పిల్లలు ఆదర్శ పాఠశాల కి వెళ్తుండగా, ఒక్కటే బస్సు ఉండడంతో ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు..



## గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :

గజ్వేల్ నియోజకవర్గం శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ మీడియా అధికార ప్రతినిధి మరియు మాజీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్.



## పేద మహిళలకు చీరలను పంపిణీ చేసిన బీజేపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 1 .... తార్నాకకు చెందిన సీనియర్ నాయకులు ఆకుల నాగభూషణం సతీమణి కస్తూరిబాయి సంస్మరణ కార్యక్రమాన్ని తార్నాకలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం పలువురి పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె కుమారుడు ఆకుల శ్రీనివాస్, భర్త ఆకుల నాగభూషణం మాట్లాడుతూ తాము ప్రతి సంవత్సరం నిరుపేదలకు చీరలు పంపిణీ చేస్తామని అందులో ఎంతో ఆనందం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు చాడ సురేష్ రెడ్డి, సికింద్రాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేయించారు. అంతకు ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆకులు నాగభూషణం ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కస్తూరిబాయి జ్ఞాపకార్థం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మున్నూరు కాపు సంఘం నాయకులు మోహన్ తో పాటు పాల్గొన్నారు.

## కేంద్రంలో అధికారంలోకి రాబోయేది భారతీయ జనతా పార్టీయే భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కొత్త రామచంద్రు



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 1

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కొత్త రామచంద్రు మీడియాతో మాట్లాడుతూ గురువారం రోజున కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ అన్ని వర్గాల వారికి న్యాయం చేకూర్చేలా ఉందని అన్నారు.మోదీ సర్కారు హయాంలో పదేళ్లప్రగతి నిప్రస్తావిస్తూనే వచ్చే 25 ఏళ్లలో సాధించాల్సిన ప్రగతిని ప్రస్తావిస్తూ,( పభుత్వం 2024%--%25 ఆర్థిక ఏడాదికి మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టింది.ఎన్నిక తాయిలాలకు ఏలాంటి చోటులేకుండానేపద్దును ప్రకటించిన ఆర్థిక మంత్రినిర్మలాసీతారామన్ పేద, మధ్యతరగతి సొంతింటి కల నెరవేరుస్తామని హామీఇచ్చారు.మొత్తం 47లక్షల 65వేల768 కోట్ల రూ పాయల అంచనాలతో బడ్జెట్ ను పార్లమెంటుకు సమర్పించారు. అత్యధికంగా రక్షణ రంగానికి 6లక్షల20 వేల కోట్లుకేటాయించారు. పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అద్భుతంగా ఉందన్నారు.కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఏది ఏమైనప్పటికిని కేంద్రంలో మళ్లీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబో తుందని అన్నారు.



## ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

### యూనియన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి

### ఫోటో భవన్లో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం

మందమర్రి ఫిబ్రవరి 1: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని ఫోటో, వీడియో గ్రాఫర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సంక్షేమానికి కృషి చేస్తానని పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి తెలిపారు. రెండోసారి అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటస్వామి బుధవారం పట్టణంలోని ఫోటో భవనంలో ఘనంగా ప్రమాణస్వీకారం మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నల్ల సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై, వెంకటస్వామినికి నియామక పత్రానికి అందజేస్తూ,అభినందనలు తెలుపుతూ, ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గని రవీందర్, కోశాధికారి శ్రీపతి రవి,శ్రీరాంపూర్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, నాయకులు అగ్గు సాగర్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## సంగెం సర్పంచ్ కి వీడ్కోలు ఘనంగా సన్మానం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 1

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో సర్పంచ్,వార్డ్ మెంబర్స్ ఐదు సంవత్సరాల పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నరసింహ ఆధ్వర్యంలో గురువారం రోజున ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవీకాలంలో సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీ, తాగునీటి సదుపాయం, వైకుంఠధామాలు, వివిధ రకాలైన అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తి చేసినందుకు సంతోషంగా ఉందని, గ్రామ ప్రజల సహాయ సహకారాలు నాపై ఉంచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసరి రాంరెడ్డి,ఉప సర్పంచ్ చింతాకుల వినోద నాగరాజు, సెక్రటరీ విజయ్ కాంత్, వార్డ్ మెంబర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేత

మందమర్రి ఫిబ్రవరి 1: వార్త మిర్రర్ ప్రతినిధి దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల,కర్షకుల సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 16న నిర్వహించా సమ్మెలో సింగరేణి కార్మికులందరు పెద్ద ఎత్తున పాల్గొని,సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి,ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు పిలుపునిచ్చారు. బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ కు యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ఉన్న కార్మికుల, రైతుల డిమాండ్లపై రైతు సంఘాలతో పాటు సిఐటియు, ఏఐటియుసి,ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ సంఘాలు కలిసి దేశ వ్యాప్త సమ్మెకు పిలిపునివ్వడం జరిగిందన్నారు. సింగరేణిలో సైతం కార్మికుల సొంతింటి కల, అలవెన్స్ లపై ఐటి మాఫీ, కొత్త గనుల కేటాయింపులు తదితర డిమాండ్లను సైతం నోటీసుల పొందుపరచడం జరిగిందన్నారు. సింగరేణిలోని అన్ని యూనియన్లు కలిసికట్టుగా సమ్మెను విజయవంతం చేసి, కార్మికుల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కాసిపేట 1గని ఫిట్ కార్యదర్శి దెబ్బటి తిరుపతి, కాసిపేట 2గని ఫిట్ కార్యదర్శి బుద్దే సురేష్, నాయకులు నాగవెల్లి శ్రీధర్, చైతన్య రెడ్డి, కల్వల శ్రీనివాస్, లింగాల రమేష్,దనిశెట్టి సురేష్ లు పాల్గొన్నారు.




## దేవరకొండ నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన నరసింహులు

దేవరకొండ ఫిబ్రవరి 01 వార్త మిర్రర్:::దేవరకొండ గతంలో సీఐ గా సేవలందించిన నాగభూషణరావు వనపర్తికి బదిలీ ఆయన స్థానంలో నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేసిన ఏం. నరసింహులు దేవరకొండ నూతన సిఐగా గురువారం నాడు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. పట్టణంలో శాంతిభద్రతల పట్ల ప్రజల సహకరించాలని ఆయన కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.



## నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా పెద్ది భార్గవ్

మందమర్రి ఫిబ్రవరి 1: వార్త మిర్రర్ ప్రతినిధి

ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం జిల్లా నూతన అధ్యక్షునిగా ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పెద్ది భార్గవ్ ఎన్నికయ్యారు.మంగళవారం గాంధారి ఖిల్లాలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేసినేని రాజయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా, జిల్లాలోని అన్ని మండలాల చెందిన సంఘం నాయకులు పాల్గొన్నారు.ఈసమావేశంలో ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పెద్ది భార్గవ్ నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కాగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు లవుడం రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు గంజి రాజన్న, తట్ల భీంరావు, కొమ్ముల బాపు, పల్లా చంద్రయ్య, జిల్లా నాయకులు పాలమాకుల భీమ్ సేన్, గుండం రాజేష్, నవనందుల రాంచందర్, మార్నేని రాజేశ్వరి లు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి పరచడంలో అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే బాలునాయక్

## నియోజకవర్గానికి దిక్సూచిలా పని చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

## దేవరకొండ డివిజన్ నాయకులు లోచాన్ సింగ్

దేవరకొండ ఫిబ్రవరి 01 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపించడానికి తన అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అని కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు లోచన్ సింగ్ అన్నారు. బుధవారం నాడు దేవరకొండ మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం లోచన్ సింగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నియోజకవర్గాన్ని బ్రష్టు పట్టించే విధంగా పరిపాలన కొనసాగించారని కమిషన్ల కక్కుర్తి కోసమే తప్ప దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిని పరచడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. 2009 ఎమ్మెల్యేగా ఎన్నికైన నేనావత్ బాలునాయక్ దేవరకొండ నియోజకవర్గం లో ప్రభుత్వ ఆసుపత్రులు కానీ పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలు గ్రామాలలో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణాలు బాలు నాయక్ హయం లోనే జరిగినాయి తప్ప గత పాలకులు చేసిన అభివృద్ధి ఎక్కడ లేవని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటు దిశగా పనిచేసే ప్రజలకు సమర్థవంతమైన ప్రజాపాలన అందించే లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాలలో కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటూ వారి సమస్యల పట్ల అప్పటికప్పుడు సానుకూలంగా స్పందిస్తూ నాయకులతో మమేకంగా కొనసాగుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ లో మరింత ఉత్సాహాన్ని నింపిన నాయకుడు బాలునాయక్ అని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి తండాలలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు బాలు నాయక్ నేను సైతం ముందుంటున్నాడని వారు అన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రజలకు మరింత చేరువ దిశగా ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి ప్రజా పాలనలో ప్రభుత్వ అధికారులు ప్రజల సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ అధికారులచే ప్రజలకు సేవలను అందించాలని ఆయన సూచించడం గొప్ప విషయం అని లోచన్ సింగ్ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయాల కతీతంగా సర్పంచులు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు స్నేహభావంతో మెలగాలని ఆయన కోరడం మంచి విషయమని వారు అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల్లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న



నియోజకవర్గనికి దిక్సూచిగా నిలబడుతూ వారి సమస్యల పట్ల వారికి అందాల్సిన నిధులు బిల్లుల పట్ల ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో చర్చలను కొనసాగిస్తూ వారి సమస్యలపై పూర్తిస్థాయిలో పనిచేస్తున్నటువంటి నాయకుడు ఎమ్మెల్యే బాలు నాయక్ అని ఆయన వ్యాఖ్యానించారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ప్రజలలో మరింత ఆదర అభిమానాలు, ప్రేమానురాగాలు పంచుకున్న వ్యక్తిగా నిలిచిపోతాడని నియోజకవర్గ వ్యాప్తంగా ఆయనకు అభిమానులు ఆత్మీయులు ఎక్కువగా ఉన్నారని వారన్నారు. గతంలో దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా జెడ్పి చైర్మన్గా, మళ్లీ దేవరకొండ ఎమ్మెల్యేగా పనిచేస్తున్నటువంటి గిరిజన ముద్దుబిడ్డ పేదోడికి అండదండగా ఉండే వ్యక్తి ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆయనకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో చోటు కల్పించాలని వెనుకబడ్డ ఈ దేవరకొండ గిరిజన ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి పదంలో పరుగులు పెట్టించడానికి క్యాబినెట్ హోదా మరింత సుగమం అవుతుందనీ ప్రజా పాలన ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. దేవరకొండ నియోజకవర్గం మరింత బలోపేతం రాబోయే కాలంలో దేవరకొండ పట్టణాన్ని నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దరంలో ఎటువంటి అపోహలకు తావు లేకుండా పనిచేసే వ్యక్తి బాలు నాయక్ అని లోచన్ సింగ్ తెలిపారు.



## విఆర్ఎల వారసులను నియమించాలని తహసీల్దార్ కు వినతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 1:-( వార్త మిర్రర్)

విఆర్ఎల వారసులను నియమించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ ఎన్. హరిబాబుకు గురువారం విఆర్ఎలు వినతిపత్రం సమర్పించారు. జిఓ నెంబర్ 81, 85, 95 ప్రకారం 3,797 రెగ్యులర్ చేస్తూ జారీ చేశారని, 61సంవత్సరాలు నిండిన విఆర్ఎల వారసులను విద్యార్హతలను బట్టి జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, అటెండర్లుగా నియమించాలని కోరారు. 40 నుండి 45సంవత్సరాలు పని చేశామని ఇక చేయలేమని తమ వారసులను నియమించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో విఆర్ఏలు ఎం. నాగరాజు, యాకుబు, బి. విజయలక్ష్మి, జగపతిబాబు, నాగేశ్వర్రావు ఉన్నారు.



# త్వరలో ఆరు గ్యారెంటీలు అమలు

**-మార్చి లోపు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు-**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి సభను విజయవంతం చేయండి-**

**-చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

మందమర్రి ఫిబ్రవరి 1: వార్త మిర్రర్ ప్రతినిధి ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే 6 గ్యారంటీలు అమలు చేస్తారని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంద్రవెల్లిలో నిర్వహించు బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని,చెన్నూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలు, ఇంద్రవెల్లి సభకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు నియోజకవర్గం నుండి సుమారు పదివేల మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరుకానున్నట్లు తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రానున్న రోజుల్లో కోల్ బెల్ట్ ప్రాంతంలో కొత్త గనులు ఏర్పాటు చేసి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సింగరేణిలో ఇప్పటికే 80శాతం కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు స్థానికులకే ఇవ్వాలని యాజమాన్యం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని గుర్తు చేశారు. కాళేశ్వరంలో చాలా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జార?ండ్ ముఖ్యమంత్రిని బుధవారం ఈడీ అరెస్ట్ చేసిందని, జార?ండ్ లో జరిగిన చిన్న కుంభకోణాలకే అక్కడి ముఖ్యమంత్రిని అరెస్టు చేయడం



జరిగిందని, దేశంలోనే కాళేశ్వరం అతిపెద్ద కుంభకోణమని, దీనిపై కేంద్రం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.మిషన్ భగీరథలో సైతం 40 వేల కోట్ల కుంభకోణం జరిగిందని,నాసిరకం పైపులు వాడటంతో అంతటా లీకేజీలు వస్తూ,నీరు వృధాగా పోతుందని ఆరోపించారు.చెన్నూరు నియోజకవర్గంలోని ఎస్సీ కాలనీలలో సిసి రోడ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,ఈజిఎస్ నిధులతో వీటిని నిర్మించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మార్చి లోపు మందమర్రి, చెన్నూరు పట్టణాలలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ప్రారంభించి, యువతకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, నాయకులు సోత్కు సుదర్శన్, గుడ్ల రమేష్,మంద తిరుమల్ రెడ్డి, ఎండి ఇసాక్, జావేద్, పాషా పాల్గొన్నారు.

## సాయి జీనియస్ హై స్కూల్ వీడ్కోలు వేడుకలు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 1.కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమయాన్ని వృధా చేయకుండా భవిష్యత్తులో అవసరమైన లక్ష్యాలను నిర్ణయించుకొని వాటి సాధన కోసం శక్తి వంతంగా కృషి చేయాలని సూచించారు. మరియు మార్చి నెలలో జరగబోయేపరీక్షలు ఉత్తమ ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్. చంద్రశేఖర్, పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలంటే ఏకాగ్రతతో చదవాలని సూచించారు. ఇట్టి సందర్భంగా సంస్కృత కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఇట్టి కార్యక్రమం ఉపాధ్యాయులు చౌకి సుధా,గణేష్,రమేష్,సురేష్,రాజేందర్, వసంత లక్ష్మిరాజ్యం ఇతరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 1యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో సర్పంచ్ ల పదవి కాలం ముగిసిపోవడంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. వలిగొండమండలంలోని మొత్తం 37 గ్రామపంచాయతీలకు 13 మంది గెజిటెడ్ అధికారులను నియమించడం జరిగినది.ఒక ప్రత్యక గెజిటెడ్ అధికారికి 3 గ్రామపంచాయతీలు కేటాయించడం జరిగినది.శుక్రవారం రోజుతేది:02.02.2024 నుండి వీరు ప్రత్యేక పాలనా విధులలో చేరబోతున్నారు.

## సీఎంపిఎఫ్ ఆన్లైన్ సేవలు ప్రారంభం

## ఢిల్లీ నుంచి ప్రారంభించిన బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి

మందమర్రి ఫిబ్రవరి 1: వార్త మిర్రర్ ప్రతినిధి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(సిఎంపిఎఫ్) లో ప్రావిడెంట్ ఫండ్,పెన్షన్ కోసం ఆన్లైన్ సర్వీస్(సి-సిఏఆర్ఇఎస్ పోర్టల్)ను బుధవారం కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఢిల్లీ నుండి ప్రారంభించారని, బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు బుధవారం ఫోన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా, మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, బొగ్గు కంపెనీల సీఎండి లు, సిఎంపిఎఫ్ఓ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారని తెలిపారు. సిఎంపిఎఫ్ఓ లో ఇది చిరస్మరణీయమైన, చారిత్రాత్మకమైన రోజు అని, ప్రస్తుతం బొగ్గు గని కార్మికులు తమ ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ల గురించి ఆన్లైన్లో తమ సమాచారాన్ని పొందగలరన్నారు. సిఎంపిఎఫ్ఓ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా కృషి ఫలితంగా, సిఎంపిఎఫ్ఓ పారదర్శకంగా,క్లెయిమ్స్ త్వరిత పరిష్కారం, మెరుగైన రికార్డుల నిర్వహణ కోసం ఇది ముఖ్యమైన ప్రయత్నమని తెలిపారు.సిఎంపిఎఫ్ఓ భవిష్యత్తులో తన సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి ఉందని, బిఎంఎస్ కృషి ఫలితంగా ఆన్లైన్, మెరుగైన సేవలు కార్మికులకు అందుతున్నాయన్నారు.



## వెంకటేశ్వరకాలనీ బస్టాండుకు బస్సులు మార్చండి

## ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

వార్తమిర్రర్, మంచాల ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 1 మంచాల మండలం ఆరుట్ల గ్రామపంచాయతీ చౌరస్తాలో వివిధ రకాల వ్యాపార సముదాయాలు, బ్యాంకు, రోడ్డుకు ఇరువైపులా కార్లు, ఆటోలు, గూడ్స్ బండ్లు తదితర వాహనాల నిలుపుదల, ప్రతినిత్యం ప్రజలు,వ్యాపారులు, కొనుగోలుదారులు నిత్యం వందలాదిమంది వాహనాలపై వచ్చి బస్టాండు ప్రాంగణంలో వాహనాలు నిలవడంతో ప్రజలు, ఉద్యోగాలకు వెళ్లేవారు, స్కూలుకువెళ్లే విద్యార్థులు, ఇతర పనులపై వెళ్లేవారు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని, నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర కాలనీ బస్టాండ్ అందుబాటులో ఉన్నందున బస్సులను మార్చాలని ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ ప్రజలతో కలిసి ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ కు గురువారం పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇంత రద్దీ ఉన్న బస్టాండ్ లో బస్సును నడపడం కష్టంగా ఉంటుందని డ్రైవర్లు చెబుతున్నారని తెలిపారు. పై విషయాన్ని పరిశీలించి గ్రామ ప్రజల సౌకర్యార్థం బస్టాండ్ ను మార్చినట్లైతే ప్రయాణానికి సౌకర్యంగా ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఆయన వెంట గ్రామప్ర పజలున్నారు.



## లైబ్రరీ ఏర్పాటు చేయాలి

మందమర్రి ఫిబ్రవరి 1: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణ, సమీప గ్రామాల విద్యార్థుల, యువకుల సౌకర్యార్థం పట్టణంలో డిజిటల్ లైబ్రరీ, స్టడీ హాల్, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధామల్ల జీవన్,ఎంబటి మోహన్ లు కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామికి వినతిపత్రం అందజేస్తూ, నిరుద్యోగుల పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో భారీగా ఉద్యోగాల ప్రకటనలు వస్తాయనే నమ్మకంతో స్థానిక యువత ఉన్నారని,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులకు, నిరుద్యోలకు సరైన స్టడీ సర్కిల్ లేక స్థానిక యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నరాని వివరించారు. స్థానికంగా పట్టణంలో ఉన్న సిఐఎస్ఎఫ్ బ్యారెక్ ను తాత్కాలిక స్టడీ సర్కిల్ గా ఏర్పాటు చేస్తూ, తాత్కాలిక మరమ్మతులు నిర్వహించి, విద్యుత్, త్రాగునీరు, కుర్చీలు లాంటి తాత్కాలిక వసతులు కల్పించాలని కోరారు.రానున్న రోజుల్లో పట్టణంలో శాశ్వతంగా డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై ఎమ్మెల్యే వివేక వెంకట్ స్వామి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే సరైన స్టడీ సర్కిల్,డిజిటల్ లైబ్రరీ అందుబాటులో తీసుకువస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు లింగంపల్లి శ్రీధర్, వెంకటేష్,వేణు లు పాల్గొన్నారు.




# పట్టభద్రులు తప్పనిసరిగా ఫిబ్రవరి 6 లోగా ఓటు నమోదు చేసుకోవాలి

## కాంగ్రెస్ నేత తీన్మార్ మల్లన్న

మిర్యాలగూడ ఫిబ్రవరి 1:- (వార్త మిర్రర్)వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం చెందిన పట్టభద్రులు ఫిబ్రవరి 6 గడువులోగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తీన్మార్ మల్లన్న కోరారు. గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓటర్ నమోదుపై పట్టభద్రులను అవగాహన కల్పించేందుకు విచ్చేసి దరఖాస్తు ఫారాలను పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల గడువు సమయం ఫిబ్రవరి 6లోగా పట్టభద్రులు తమ ఓటును తహసిల్దార్ కార్యాలయం నేరుగా గాని ఆన్ లైన్ గాని ఆఫ్ లైన్ లో గాని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న పట్టబద్రులు మరోసారి తమ ఓటు కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. నిర్లక్ష్యం వద్దని, ప్రతి పట్టభద్రుడు విధిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, అర్జున్ లు మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు కూడా తిరిగి కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. చాలామంది పట్ట భద్రులు గతంలో ఓటు వేశామని అది అప్పటి వరకేనని, మళ్లీ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తప్పనిసరిగా పట్టభద్రులు విధిగా తమ ఓటును గడువులోగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు షాగా జలంధర్ రెడ్డి, శంకర్ రెడ్డి, శంకర్ నాయక్, సిద్దు నాయక్, చలపతిరావు పాల్గొన్నారు.

## సైబర్ మోసం సీసీటీవీ ల వినియోగంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 1యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో గురువారం రోజున పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం సందర్భంగా రామన్నపేట సిఐ ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొని సైబర్ మోసం సీసీటీవీల యొక్క వినియోగంపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ క్రైమ్ మోసాలపై ఆన్లైన్లో లోన్ యూప్ లకు సంబంధించి ఎటువంటి పేమెంట్లు చేయరాదని,సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రణ చేపట్టవచ్చునని వాటి వినియోగంతో కలిగే ఉపయోగాలను పట్టణ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తాండ్రియాల గ్రామ పంచాయతీ పాలకవర్గం సేవలు మరువలేనివి

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 01

జగిత్యాలజిల్లా తాండ్రియాల గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు సందర్భంగా గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు వారు అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. అంతేకాకుండా గత సర్పంచ్ ల కంటే ప్రస్తుత సర్పంచ్ గడీల గంగప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ రూపురేకలే మారాయని గ్రామంలోని వైకుంఠ రథం గానీ, పల్లెప్రకృతి వనం గానీ, పారిశుద్యం విషయంలో గానీ, నూతన సాంకేతికతను (వాకిటాకిని )అందిపుచుకోవడంలో గానీ,గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాయని చెప్పడంలో ఏమాత్రం సంశయం లేదన్నారు.అనంతరం గడీల గంగప్రసాద్ మాట్లాడుతూ ఇట్టి గ్రామ అభివృద్ధి లో పాలు పంచుకున్న ప్రజలకు, వార్డ్ మెంబెర్స్ కు,అంగన్వాడీ, కార్యకర్తలకు, ఆశ వర్కర్లకు, హెల్త్ అసిస్టెంట్ సిబ్బందికి ,ప్రత్యేక ధన్యవాదములు తెలుపారు. అలాగే గతంలో నేను ఎవరినైనా బాదపెట్టివుంటే క్షమించాలని అన్నారు. అలాగే గ్రామం కోసం పార్టీలకతీతంగా నాయకులతో కలిసి పనిచేశానని, కరోనా సమయంలో కూడా సేవ చేయాలనే సంకల్పం తో ఎంతో మంది చనిపోతే వారి దహన కార్యక్రమం లో పాల్గొని సేవలను అందించమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అంతే కాకుండా నా ఈ ఐదు సంవత్సరల విజయంలో ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు నాకు ఎంతో తోడ్పాటును అందించారని తెలిపారు. వారి కృషి వల్లే అభివృద్ధి సాధ్యం అయ్యిందన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ బద్దం మహేష్ రెడ్డి,గ్రామ బి ఆర్ యస్ బాల్క సంజీవ్,ఏ ఎంసి డైరెక్టర్. రాచమడుగు గంగారావు,వార్డ్ మెంబెర్స్ పోలు లావణ్య, అల్లూరి జనార్దన్ రెడ్డి,ముస్కెం తిరుపతి, పానుగంటి సాగర్,పాలేపు రాజేష్,చిన్నవేణి ప్రకాష్,యస్ ఎంసి చైర్మన్ ఎండి చాంద్ పాషా,కార్యదర్శి రాజశేఖర్,ప్రముఖ వ్యాపారవేత్త బండి మురళి,మంచాల మహేష్, మాన్పూరి దామోదర్ రావు,పత్రిక రిపోర్టర్ తీగల రఘుపతి రావు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్స్, హెల్త్ అసిస్టెంట్స్,అటెండర్ గూండ్ల రాజాం, పాల్గొన్నారు.

## భువనగిరి నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

### యాదాద్రి బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాన్ని 2/02/2024 రోజున శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో జరిగే కార్యక్రమానికి మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ,మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గం ఇన్చార్జి పైళ్ళ శేఖర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, నాయకులు పాల్గొంటున్న ఈ సమావేశాన్ని భువనగిరి నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి, బిఆర్ఎస్ నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం , రైతు విభాగం , కమిటీ నాయకులు నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## గ్రామ పంచాయతీల పాలక మండల్ల పదవి కాలం ముగిసినందున ప్రత్యేకాధికారుల నియామకం చేసిన ప్రభుత్వం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :ం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం )మండలంలోని గ్రామ పంచాయతీల పాలక మండల్ల పదవికాలం గురువారంతో ముగిసినందున ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించవలసింది కానీ గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ స్థంభించకుండా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది వారి ద్వారా ఎన్నికల అయ్యి గ్రామ పాలక మండల్లు ఎర్పాటైయ్యేంతవరకు గ్రామాల్లో ప్రత్యేక అధికారుతో పరిపాలన కోనసాగించాలని ప్రత్యేక అధికారులను నియమించింది. ముందు ప్రకటించిన జాబితా కాకుండా మరో జాబితాను ప్రకటించింది.ఆత్మకూరు(ఎం)మండల కేంద్రమైన గ్రామ పంచాయతీ, మోదుగుకుంట, సింగారం గ్రామాలకు ఎంపిడిఓ ఎండీ నిరంజన్ వలీ బీలింగరాజుపల్లి, పల్లెర్ల, తుక్కాపురం గ్రామాలకు ఎంపిఓ జూలురు పద్మావతిబీ ఖప్రాయపల్లి, మోదుగుబావిగూడెం, తుర్కల రేపాక గ్రామాలకు డిప్యూటీ తహశీల్దార్ సయ్యద్ సఫీయుద్దీన్ బీపోతిరెడ్డి పల్లి, రహీంఖాన్ పేట, సారగండ్ల గూడెం గ్రామాలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బి నాగసాయి బీపల్లెపహాడు, పారుపల్లి, ఉప్పలపహడు గ్రామాలకు ఐబీ ఏఈ వెంకటరమణ బీకోరటికల్ మొరిపిరాల గ్రామాలకు పశువైద్యాధికారి డాక్టర్ కె గిరి బీకూరెళ్ళ, పుల్లాయగూడెం,రాఘవాపురం,గ్రామాలకు పశు వైద్యాధికారి డాక్టర్ సంతోష్ బీరాయిపల్లి, సర్వపల్లి, తిమ్మాపురం గ్రామాలకు ఐబీ డీఈఈ ఎం సునీల్ ప్రసాద్ లను నియామకం చేసారు. నేటి నుంచి గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారులతో పరిపాలన ప్రజలకు అందించనున్నది.



## ఉపాధ్యాయులు తీసుకునే ప్రతి క్లాసు విద్యార్థుల భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుంది

### పూర్వ ఎంఈఓ, మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిజిహైదరాబాద్ అఘఖాన్ అకాడమీలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అకాడమీలో విద్యార్థులపై ఉపాధ్యాయుల ప్రభావం ఎలా ఉండాలని ఎంతవరకు ఉండాలి అనే విషయాన్ని మోటివేషన్ క్లాస్ తీసుకుంటున్న పూర్వ ఎంఈఓ, మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు మన చేతుల్లో ఉంటుంది కనుక మనం విద్యార్థులపై తీసుకునే ప్రతి క్లాసువిద్యార్థి ,విద్యార్థినీల, భవిష్యత్ పై ఆధారపడి ఉంటుందని తెలిపారు మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు మన చేతిలో ఉన్న విద్యార్థులని విద్యార్థులు విద్యలో రాణించి జీవితంలో స్థిరపడి ఉన్నత శిఖరాలను అవరోధించాలని అప్పుడే మన శిక్షణ కు గుర్తింపు లభిస్తుందని తెలిపారు పూర్వ ఎంఈఓ మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## కొండగట్టు ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు

వార్త మిర్రర్ మల్యాల ప్రతినిధి(ఫిబ్రవరి 1): మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో రద్దీ రోజుల్లో స్వామివారి ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్టు ఆలయ ఈవో వెంకటేష్ తెలియజేశారు. సమ్మక్క- సారక్క జాతర నేపథ్యంలో ముందుగా అంజన్న స్వామి వారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో కొండగట్టుకు తరలి వస్తున్నారు. రద్దీ ఎక్కువ ఉండటంతో వారిని దృష్టిలో ఉంచుకొని ప్రతి మంగళ, శని, ఆదివారాల్లో అభిషేకం,సత్యనారాయణ వ్రతం, వాహన పూజలు ఫిబ్రవరి 20 వరకు స్వామి వారి ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు, తిరిగి మరల 21 నుండి యధావిధిగా పూజలు నిర్వహించబడతాయని ఈవో వెంకటేష్ పేర్కొన్నారు.



## వలిగొండలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు అధికారిపై దుర్భాషలాడిన షాపు యజమాని

### యజమాని పై కేసు నమోదు చేసిన పోలీసులు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 1

నాణ్యతలేని కల్తీ పదార్థాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని నల్లగొండ జోన్ ఫుడ్ అసిస్టెంట్ కంట్రోలర్ అధికారి వి.జ్యోతిర్మయి అన్నారు.గురువారం రోజున వలిగొండ పట్టణంలో వెంకటేశ్వర కాలనీలోని మణికంఠ ట్రేడర్స్ లో తనిఖీలు నిర్వహించడానికి యాదాద్రి జిల్లా ఆఫీసర్ పి స్వాతి,నల్గొండ జోనల్ ఆఫీసర్ జ్యోతిర్మయి వెళ్లగా ఆ షాపు యజమాని చీకటిమల్ల నాగభూషణం,అతని కుమారుడు మణికంఠ తన విధులకు ఆటంకం కలిగించడంతోపాటు అసభ్య పదజాలంతో దూషించారని మీ జ్యోతిర్మయి అన్నారు. వారు ఫుడ్ లైసెన్స్ కోసంఅడుగుతున్నప్పటికీ వారి వద్ద ఎఫ్ ఎస్ ఎస్ సి ఐ లైసెన్స్ ని కలిగి లేదని,ఎటువంటి చట్టపరమైన అనుమతి లేకుండా వ్యాపారాన్ని నడిపిస్తూ,కల్తీ వస్తువులను విక్రయించుతున్నాడు. ఎఫ్ ఎస్ ఎస్ చట్టం 2006 అమలు కోసం నిర్వహించాల్సిన విధులకు ఆటంకం కలిగిస్తూ అంతే కాకుండా విధుల్లో ఉన్న మహిళ ప్రభుత్వ అధికారులను అడ్డుకొని అసభ్యంగా మాట్లాడినందుకు తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అని పేర్కొన్నారు.ఇట్టి విషయాన్ని ప్రత్యక్ష సాక్షి ద్వారా వివరాలు సేకరించి చీకటిమల్ల నాగభూషణం చీకటిమల్ల మణికంఠ లపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నామని వలిగొండ ఎస్సై డి మహేందర్ తెలియజేశారు.



## విద్య ....పరిశోధనల్లో ఉస్మానియా యూనివర్సిటీ అమెరికా అబామ అబర్న్ యూనివర్సిటీ బృందం చర్చలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 1.... విద్య, పరిశోధనల్లో పరిస్పర సహకారం దిశగా ఉస్మానియా విశ్వవిద్యాలయంతో అమెరికా అలబామ లోని అబర్న్ విశ్వవిద్యాలయ ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. డాక్టర్ జార్జ్ ఫ్లవర్స్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించి... ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్ తో సమావేశమైంది. భవిష్యత్తు విద్యా అవసరాలు, ఉన్నతవిద్య, పరిశోధనల్లో పరస్పరం సహకరించుకునే విషయమై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అందిస్తున్న విద్య, పరిశోధనలపై వీసీ ప్రొఫెసర్ రవిందర్ అమెరికా బృందానికి వివరించారు. అబర్న్ విశ్వవిద్యాలయంలో చదివేందుకు ఆసక్తి ఉన్న ఓయూ విద్యార్థులకు ఫీజు రాయితీ విషయమై చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర మార్పిడితో విజ్ఞాన వ్యాప్తికి సహకరించాలని కోరారు. ఓయూ అంతర్జాతీయ వ్యవహారాల కార్యాలయం పనిచేస్తున్న తీరును వివరించారు.ఈ సమావేశంలో అబర్న్ విశ్వవిద్యాలయ అధ్యాపకులు డాక్టర్ బాబ్ బాయ్డ్, డాక్టర్ జానకీ అలవలపాటి, డాక్టర్ మురళీ ధనశేఖరన్ పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ఆచార్య బి. రెడ్యానాయక్, ఐఓఎ సంయుక్త సంచాలకులు ఆచార్య ఎల్. శివరామకృష్ణ, ఆచార్య పి. సరితా రెడ్డి, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల పాలన

### దేవరకొండ నియోజకవర్గం ప్రత్యేక అధికారుల పాలనకు రంగం సిద్ధం

### గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారులకు బాధ్యతలు అప్పగింత

### ప్రత్యేక అధికారికి, కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్

దేవరకొండ ఫిబ్రవరి 01 వార్త మిర్రర్ ::నేటితో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీ విధులను నిర్వహించడానికి ప్రత్యేక అధికారులు, ఇన్‌చార్జ్‌ల కమిటీని నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు.ఈ మేరకు దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా 214 గ్రామపంచాయతీలో గాను తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని చట్టం నెంబర్ 5, సెక్షన్ 14 (1) సెక్షన్ 15 (3) నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీల సభ్యులు,సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి 1న ముగుస్తుంది. ప్రస్తుతం సెక్షన్ 136 సబ్ సెక్షన్ ద్వారా ఫిబ్రవరి 2 నుండి గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిని నియమించడానికి జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ లో ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 2 నుండి ఈ ఉత్తర్వులకు అనుబంధంగా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు కార్యాలయ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రత్యేక అధికారులందరూ గ్రామపంచాయతీ లా ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించి సమ్మతి నివేదికను మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు అందజేయాలని ఉత్తర్వులను ఆదేశించారు.ఈ ప్రత్యేక అధికారులకు గ్రామపంచాయతీ అధికారాలను అమలు చేయడం విధులను నిర్వర్తించడం, బాధ్యతలు స్వీకరించిన నివేదికను పలు అంశాలలో ఎలాంటి అలసత్వం చూపిన తీవ్ర పరిగణించబడుతుందని ఆదేశాలు జారీ చేశారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా దేవరకొండ మండలం, చందంపేట,డిండి, నేరేడు గోమ్ము,పీ.ఏ.పల్లి, గుడిపల్లి,చింతపల్లి, కొండమల్లేపల్లి మండలాలలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. మండలంలోని మూడు గ్రామాలకు కలిపి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా 20014 గ్రామపంచాయతీలో గాను ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. వీరు శుక్రవారం నుండి వారి బాధ్యతలను స్వీకరించి ప్రజలకు అందుబాటులో ఉంటారని ఉత్తర్వులు జారీ చేశారు.గురువారం సాయంత్రమే సర్పంచుల ఆధీనంలో ఉన్న డిజిటల్ కీలు, చెక్కులు, ఇతర రికార్డులన్నంటినీ స్వాధీనం చేసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు.రికార్డుల స్వాధీనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రత్యేక అధికారికి, కార్యదర్శికి ప్రభుత్వం జాయింట్ చెక్ పవర్ అవకాశం కల్పించింది. డిజిటల్ కీకి స్పెషల్ ఆఫీసర్ అధీకృత అధికారిగా వ్యవహరిస్తారు. డిజిటల్ కీ, చెక్కులు, రికార్డుల్లో ఏదైనా సమస్య తలెత్తితే కార్యదర్శిదే బాధ్యత అని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఇక నుంచి గ్రామ పంచాయతీలలో డ్రా చేసే నిధులన్నింటినీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుంది.



## ఓయూ చీఫ్ వార్డెన్, బెస్ట్ అడ్మినిస్ట్రేటర్

### డా.కొర్రేముల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ బృందం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 1.. గత నాలుగు ఏళ్లుగా ఓయూలో విద్యార్థుల హాస్టళ్లను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ చీఫ్ వార్డెన్ గా ఉత్తమమైన పరిపాలనను అందిస్తున్నందుకు గాను చీఫ్ గార్డెన్ డా.శ్రీనివాస్ పరిపాలన కాలాన్ని ఒక సంవత్సరం పాటు పొడిగించారు.ఈ సందర్భంగా డా. కొర్రెముల శ్రీనివాస్ ను గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ బృందం శుభాకాంక్షలు తెలిపారు.మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశాలు ఇస్తే ఎంత అద్భుతమైన పరిపాలన అందివ్వలగరో, ఎంత సమర్థవంతంగా పని చేయగలుగుతారో చెప్పడానికి నిలువెత్తు నిదర్శనం డా. కొర్రెముల శ్రీనివాస్ అని ఎమ్మెస్ ఎఫ్ నాయకులు పేర్కొన్నారు.కానీ పాలకవర్గాలు సామాజిక వివక్షత చూపుతూ మాదిగలను అవకాశాలకు దూరం పెడుతున్నారని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించాలని విద్యారంగ పదవుల నియామకాల్లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్,ఎంఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపొగు శివ, ఎమ్మెస్ ఎఫ్ ఓయూ అద్యక్షులు మంద రాజు మాదిగ, ఓయు ఎమ్మెస్ ఎఫ్ నలిమెల వంశీరాజు మాదిగ, ఓయూ సీనియర్ నేత రీసెర్చ్ స్కాలర్ నకిరేకంటి నాగరాజు మాదిగ,ఓయూ నేతలు లక్ష్మన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి కొత్త బస్టాండ్ ఎదురుగా టాటా ఏస్ యూనియన్(ఎఐటియుసి అనుబంధం)ఆధ్వర్యంలో

### ఏర్పాటు చేసిన ఎఐటియుసి నూతన జెండాను ఆవిష్కరించిన ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంధారపు వెంకటేశం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కొత్త బస్టాండ్ ఎదురుగా భువనగిరి టు మోత్కూరు రూట్ టాటా ఏస్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన జెండా దిమ్మె ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎఐటియుసి జెండాను ఆవిష్కరించిన ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందారపు వెంకటేశం.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, క్యాబ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బి తిరుమలేష్, ప్రజా నాట్యమండలి మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్ (రాణా) సామల భాస్కర్, మోత్కూర్ రూట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దంతూరి గ్యానేశ్వర్, మద్రిపల్లి సాయి కిరణ్, నాయకులు పంజాల సాయి, గడ్డం వీరాస్వామి, ఎడ్ల నరేష్, మట్ట కుమార్ , నరేష్, ఉపేందర్, భూపాల్ రెడ్డి, బండారి సుమన్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.



## చిత్తనురి రాముడు మృతి బాధాకరం

### దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ ఫిబ్రవరి 01 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణానికి చెందిన చిత్తనురి రాముడు మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఆయన మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట కౌన్సిలర్ ముడవత్ జయప్రకాష్ నారాయణ, నల్లగసు సత్యనారాయణ,గుదేటి సత్యం,బొడ్డుపల్లి కృష్ణ, పాత్లవత్ లక్ష్మణ్,తదితరులు ఉన్నారు.



## జాతీయస్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన చుంచు మనోజ్ యాదవ్

వార్త మిర్రర్, మల్కాజ్గిరి:కీసర బోగారం గ్రామానికి చెందిన చుంచు ప్రభాకర్ యాదవ్ కుమారుడు చుంచు మనోజ్ కుమార్ యాదవ్ తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయస్థాయి కబడ్డీ క్రీడల పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ మనోజ్ 49 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అని తెలిపారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపికై జాతీయస్థాయిలో ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు.



# మగవారి కోసం ప్రత్యేక బస్సులు

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఆరు గ్యారెంటీల ఫైల్ మీదనే సంతకం చేసింది. ఆ వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించింది. డిసెంబర్ 9 నుంచి ఈ పథకం ప్రారంభమైంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా అమలు చేస్తోన్న ఉచిత ప్రయాణం పథకం కింద తెలంగాణలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కిడికైనా ఫ్రీగా ప్రయాణించొచ్చు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డీనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో జీరో టికెట్‌తో వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు.ఈపథకానికి రాష్ట్రవ్యా ప్తంగా పెద్ద ఎత్తున స్పందన వస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. గతంలో రోజూ ప్రయాణం చేసే మహిళా ప్రయాణికులు 12-14 లక్షలు ఉండగా.. ఇప్పుడు వారి సంఖ్య 30 లక్షలు దాటుతున్నట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.బస్సుల్లో పురుషులకు కేటాయించిన సీట్లలోనూ మహిళా ప్రయాణికులే కూర్చుంటున్నారు. దాంతో చాలా మంది మగవారు.. తమ కోసం ప్రత్యేక బస్సులు నడపాలని.. లేదంటే అదనపు సర్వీసులైనా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ మేరకు పలువురు.. ఆర్టీసీ బస్సుల్లో రద్దీ, మగవారికి సీట్లు లేకపోవడం వంటి ఘటనలను వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. తమ గోడు పట్టించుకోవాలని ఆర్టీసీ అధికారులను రిక్వెస్ట్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో టీఎస్‌ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకోనుం దని,వార్తలు వస్తున్నాయి. బస్సుల్లో రద్దీని దృష్టిలో పెట్టుకుని.. అవసరమైన రూట్లు, సమయాల్లో పురుషుల కోసం ప్రత్యేక బస్సులు నడిపే విషయంపై ఆర్టీసీ ఆలోచన చేస్తోన్నట్లు తెలుస్తుంది.పురుషులుకు ప్రత్యేకంగా సీట్ల కేటాయింపుపైనా కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఉచిత ప్రయాణం వల్ల విద్యార్థులు సైతం ఇబ్బంది పడుతు న్నారు. ఈ క్రమంలో వారి కోసం కొన్ని మార్గాల్లో మరిన్ని సర్వీసులు నడిపే విషయంపై ఉన్నతాధి కారులు చర్చిస్తున్నారట.అలాగే సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక సీట్లలో తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిసింది. సమయాల వారీగా రద్దీపై సమగ్ర సమాచారం వచ్చాక పురుషులకు, విద్యార్థులకు స్పెషల్ బస్సులు నడపడంపై ఉన్నతాధి కారులు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

# ఎన్నికల బడ్జెట్ డా. పి. మోహన్ రావు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 1... నూతన పార్లమెంట్ భవనంలో గురువారం కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగం పూర్తిగా లోక్ సభ ఎన్నికల ప్రసంగాన్ని తలపించినట్లు ఉన్నదని రైల్వే డిగ్రీ కళాశాల రిటైర్డ్ అసోసియేట్ ' ప్రొఫెసర్ పి. మోహన్ రావు అన్నారు. ఈ మేరకు ఆయన కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పై తన అభిప్రాయాన్ని తెలియజేశారు. కేంద్రంలో మూడవ పర్యాయం మోడీ నాయకత్వంలో అధికారం కోసం బిజేపి ఉవ్విల్లురుతుందన్నారు. అందుకుగాను మహిళలతో పాటు అన్ని వర్గాలను ప్రసన్నం చేసుకోవడానికి శక్తి వంచనలేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి కిషాన్ పథకం క్రింద రైతులకు పెట్టుబడి కోసం ప్రస్తుతం ఇస్తున్న రూ. 6 వేలను తొమ్మిది వేలకు పెంచుతారని భావించిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. రూ.5 లక్షల ప్రమాద బీమాను సైతం పంచలేదన్నారు.



## ఓయూ లో ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 1... ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి నీ ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆర్ట్స్ కళాశాల వద్ద గద్దర్ అన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## దేవరకొండ నియోజకవర్గం లో సైనిక్ దళ్ నాయకులు పై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు



దేవరకొండ ఫిబ్రవరి 01 వార్త మిర్రర్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకే నల్గొండ ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా కమిటీలను కొనసాగిస్తున్నాము.తేదీ 31-01-2024రోజున నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో కొంతమంది స్వార్థపూరిత వ్యక్తులు,ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర నాయకుడు అయినటువంటి బుర్రి వెంకన్న ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి అయిన నాపై పత్రికా ద్వారా చేసిన తప్పుడు ఆరోపణగా పత్రికల ద్వారా ఆయన ఖండించారు. గురువారం నాడు వార్తలు ప్రతినిధితో మాట్లాడుతూడాక్టర్ బాబా సాహెబ్ స్థాపించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సంఘంలో పనిచేస్తూ సంఘం నియమనిబంధనలను, ఉల్లంఘిస్తూ సంఘానికి ఆటంకం కలిగిస్తున్నందున, తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కమిటీ వారు ప్రస్తుత జిల్లా కమిటీని రద్దుచేస్తూ, నల్గొండ ఉమ్మడి జిల్లాలకు కమిటీలు వేసి సంఘాని విస్తృత స్థాయిలో కొనసాగించుటకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అయినా బురి వెంకన్న అను నాకు అధికారికంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బాధ్యతలను ఇస్తూ గౌరవ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శ,కమిటీ సభ్యులు అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు.రాష్ట్ర కమిటీ మేరకు నల్గొండ ఉమ్మడి జిల్లాలలోజిల్లాలలో కమిటీలను కొనసాగిస్తూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను భారత రాజ్యాంగాన్ని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ద్వారా విస్తృతస్థాయిలో ప్రచారం కమిటీలను ఏర్పాటు చేస్తామని వారున్నారు. బుధవారం నాడు ఆయా పత్రికలో వచ్చినటువంటి వార్తలు తప్పుడు వార్తలు, సంఘం పట్ల సంఘం నియమా నిబంధన ఉల్లంఘిస్తూ ప్రవర్తిస్తున్న వీరిపై వీరి ప్రస్తుత కమిటీని రద్దు చేస్తూ, తప్పుడు ఆరోపణలకు పాల్పడిన వ్యక్తుల సభ్యత్వాన్ని రద్దు చేయుటకు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్తాననీ,ఉద్దేశపూర్వకంగా సంఘం పట్ల గాని, సంఘంలో పనిచేస్తున్న నిజాయితీగల వ్యక్తుల పైన గాని తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని బుర్రి వెంకన్న తెలిపారు...

# వాహనం పై స్టంట్లు.... రేసింగ్ లు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న యువత

## ట్రిపుల్ రైడింగ్ ప్రమాదకరం ఏసిపి జి శంకర్ రాజు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 1.... జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట ఏసిపి జి. శంకర్ రాజు వారి సిబ్బంధి అద్వర్యంలో ఎస్ఆర్ నగర్ లోని "లక్ష్య కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్" విద్యార్థులు, వారి సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు అని అన్నారు. యువత రేసింగ్, స్టంట్ లు చేస్తూ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ. 1,200 వరకు జరిమానా విధిస్తారని, మూడు నెలలు లైసెన్స్ సస్పెండ్ అవుతుందన్నారు. 2023 లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసినందుకు రూ.523,382 కేసులు బుక్ అయ్యాయని, 2022తో పోలిస్తే 88.66 శాతం పెరిగాయి, 2022 లో కేవలం 277,422 కేసులు మాత్రమే నమోదయ్యాయి. 2023 నాటికి హైదరాబాద్ లో దాదాపు 56.9 లక్షల ద్విచక్ర వాహనాలు ఉన్నాయని, అందులో 18 లక్షల మందికి పైగా హెల్మెట్ ధరించలేదని తెలిపారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపినచో అది చట్టరీత్య నేరమని తెలిపినారు. మోటారు వాహన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పబ్లిక్ రోడ్లపై ఎవరూ వాహనం నడపకూడదన్నారు. అలా వాహనాలు నడిపినచో రూ. 5000 వరకు చలాన్, మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు. ఈ సంవత్సరం సుమారు రూ.5700 మంది లైసెన్స్ లేని వారికి టీటీఐ బేగంపేటలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడపరాదని అది చట్టరీత్య నేరమన్నారు. వాహనాలు నిర్లక్ష్య%శీ% గా నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. సమాజంలో జరిగే నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ వయసు నుంచే పట్టుదల, కృషి, ఆత్మ విశ్వాసం అలవర్చుకోవాలి అన్నారు . వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. లక్ష్య కాలేజీ నుండి ఐపీఎస్ ఉమేష్ చంద్ర విగ్రహం వరకు విద్యార్థులు, కాలేజ్ సిబ్బంది తో కలసి ఆయన ర్యాలీ నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమములో సుమారు రూ. 400 మంది విద్యార్థులు మరియు చైర్మన్ మురళి, డిగ్రీ కాలేజీ ప్రినిసిపాల్ డా.సాయి కుమార్ , జూనియర్ కాలేజీ ప్రినిసిపాల్ శ్రీ. శివ ప్రసాద్ రెడ్డి, హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ ప్రియాంక చౌదరి , మణికంఠ మేనేజర్ వారి సిబ్బంది మరియు, శ్రీ.కృష్ణ, బేగంపేట అండ్ హీరో మోటార్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



## తార్నాక లో సీసీ రోడ్ పనులను ప్రారంబించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 1... తార్నాక డివిజన్, హనుమాన్ నగర్ లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంబించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కాలనీ వాసులు మరియు బీఆర్ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం లో తీరిన ఉద్యోగుల ఇబ్బందులు ఎన్ ఎస్ యూ ఐ మాజి రాష్ట్ర కార్యదర్శి మహంతు అర్జున్



మందమర్రి ఫిబ్రవరి 1: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు 1 వ తేదీ నే వారి బ్యాంక్ అకౌంట్ లో జమ కావడంతో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ పాలనపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారని మాజి ఎన్నెస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మహంత్ అర్జున్ స్పష్టం చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1వ తేదీనే ఉద్యోగులకు ప్రభుత్వ వేత నాలు చెల్లించడం తో ఉద్యోగులు చాలా సతోషం గా వున్నారని అన్నారు.గత పాలనలో 22 వ తేదీ వచ్చిన జీతాలు పడక ఉద్యోగులు చాలా ఇబందులు పడ్డారని వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం లో అలాంటి బాధలు లేకుండా సీఎం రేవంత్ రెడ్డి వారికి ఎలాంటి సమస్యలు వున్న తీరుస్తాను అన్ని మాట ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.మాట తప్పని మడమ తిప్పని టైగర్ రేవంత్ రెడ్డి వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని 1 వ తేదీనే జీతాలు జమ చేసి కాంగ్రెస్ పాలన ప్రజా పాలన అని నిరూపించారని ఆన్నారు.ప్రజా ప్రభుత్వం అనేందుకు ఇది ఒక నిదర్శనం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదు చేతలు చేసి చూపించే ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు.



## గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 1

"గావ్ చలో బస్తీ చలో" అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాయికల్ పట్టణ, మండల ప్రవాసి ఈ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి ఈ సందర్భంగా డా.బోగ శ్రావణి మాట్లాడుతూ...."గావ్ చలో బస్తీ చలో" అభ్యన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ప్రవాసి కార్యకర్తలను నియమించడం జరుగుతుంది,ఈ ప్రవాసి కార్యకర్తలు ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి వెళ్లాల్సి ఉంటుంది. ఆ ప్రవాసి కార్యకర్త ఆ గ్రామంలో ఒక రోజు మొత్తం తిరుగుతూ స్థితిగతులను పరిశీలించి గ్రామంలో బూతు కమిటీలను అధ్యయనం చేసి అక్కడ ఉన్నటువంటి వివిధ సంఘాల నేతలను, కవులు కళాకారులు, క్రీడాకారులను కలిసి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించి ఆ గ్రామంలోని సమస్యల గురించి చర్చలు జరపాలి. పేదల సంక్షేమం మహిళా సాధికారత అంతర్గత, బాహ్య భద్రత, సాంస్కృతిక పునరుద్ధరణ విదేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి అనేక రంగాలలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా ఊహకు కూడా అందని సాధారణ అభివృద్ధి సాధించింది, అభివృద్ధి దార్శనికతకు కేంద్ర రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా 2024 లోక్ సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగొట్టి యావత్ దేశ ప్రజలను విశ్వాసాన్ని చురగొనాలి. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం,రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు, ఎంపీటీసీ మహేష్, ఉపాధ్యక్షులు పసునూరి శ్రీనివాస్, కన్వీనర్ సామర్ల సతీష్, కో కన్వీనర్ బుర్ల గోపి, మచ్చ నారాయణ, మూగల మారుతి,కుర్మా మల్లారెడ్డి, మంగళారపు లక్ష్మీనారాయణ, తోగిట లక్ష్మీనారాయణ, బాల చంద్ర శేఖర్, రాజగోపాల్, అంగడి పరమేశ్వర్ బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మండల పట్టణ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కోరటికల్ గ్రామ పంచాయతీ పాలకుల పదవి ముగింపు సందర్భంగా ఘనంగా సన్మానించి గ్రామ పంచాయతీ ఉద్యోగులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యుల పదవికాలం ముగిసినందున సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ తోపాటు ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లను గ్రామ పంచాయతీ ఉద్యోగులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పదవి ఉన్నను పదవి లేకపోయినాను గ్రామ అభివృద్ధికి సహయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఉద్యోగులను సన్మానించిన గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు. ఉపాధి హామీ క్షేత్ర సహయకురాలు లోడి సుమలత సన్మానం పొందిన తరువాత మాట్లాడుతూ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలక మండలికి ప్రజలకు ఉద్యోగులు అందుబాటులో ఉంటు గ్రామం సర్వతోముఖాభివృద్ధికి తోడుగా నిలుస్తామని అన్నారు.




## సిఎంఓఏఐ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

మందమర్రి ఫిబ్రవరి 1: వార్త మిర్రర్ ప్రతినిధి

ఇటీవల జరిగిన కోల్ మైన్స్ ఆఫీసర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) ఎన్నికల్లో సింగరేణి ఏరియా నుండి గెలుపొందిన ఏరియా నూతన కార్యవర్గాన్ని గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం,ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ మనోహర్ ఘనంగా సన్మానించి,వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సింగరేణి అధికారుల సంఘం(సిఎంఓఏఐ) ఏరియా నూతన అధ్యక్షుడు రమేష్(కేకే ఓసిపి), ఉపాధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర్లు(ఆర్కేపి ఓసిపి మేనేజర్),ఏరియా కార్యదర్శి పైడీశ్వర్(ఏరియా స్టోర్స్ ఎస్ఈ),జాయింట్ కార్యదర్శులు నాగవర్ధన్(డిప్యూటీ అండర్ మేనేజర్), నరేష్(ఈ అండ్ ఎం డివైఎస్ఈ) రవి(ఐటీ ప్రోగ్రామర్),కోశాధికారి సంధ్యారాణి(ఎఫ్ అండ్ ఏ), జాయింట్ కోశాధికారి సంతోష్(సీనియర్ అండర్ మేనేజర్) లు గెలుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఇడి డిజిఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

## ఈ నెల 3న మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం చైర్మన్ మహమూద్అలీ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 1:- (వార్త మిర్రర్)

మిర్యాలగూడ పట్టణం రామచంద్ర గూడెంలోని మీనా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఈ నెల 3న నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ఎండి మహమూద్అలీ, డైరెక్టర్ షహలా బతుల్ తెలిపారు. వైద్య శిబిరంలో నిపుణులైన డాక్టర్లచే అన్ని రకాల వ్యాధులను అదునాతన పరికరాల్లో పరీక్షలు జరుపుతారన్నారు. ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, ఈఎన్టి స్క్రీనింగ్, గైనకాలజిస్ట్ పరీక్షలు, జనరల్ ఫిజీషియన్, దంత పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. శిబిరం ప్రారంభానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ ఆర్డీవో బి.చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ లు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వార్తా మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 1

రాయికల్ పట్టణానికి చెందిన జిన్నా మనోహర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా దుబాయ్ లోని స్నేహితుల సహకారంతో గురువారం 35,600 ముప్పది ఐదు వేల ఆరు వందల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కిరణ్ కుమార్, బద్రి ధర్మేందర్,.. రాము, సత్తయ్య మిత్రబృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డర్ చేసిన రోజే డెలివరీ.. ఫ్లిప్‌కార్ట్ సరికొత్త

అయితే కంపెనీ మధ్య నెలకొన్ని పోటీ నేపథ్యంలో కంపెనీలు వినియోగదారులను ఆకర్షించే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే తాజాగా ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ సరికొత్త ప్రయత్నానికి తెర తీసింది. వస్తువులను బుక్ చేసిన రోజే డెలివరీ చేసేందుకు ఫ్లిప్ కార్ట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 20 నగరాల్లో..ఈ–కామర్స్ రంగం రోజురోజుకీ విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్ షాపింగ్‌కు క్రేజ్ పెరుగుతోంది. అన్ని రకాల వస్తువులను ఆన్‌లైన్‌లోనే కొనుగోలు చేసే రోజులు వచ్చేశాయ్. చివరికి పాల ప్యాకెట్లు కూడా ఆన్‌లైన్‌లోనే ఆర్డర్ పెట్టే రోజులు వచ్చేశాయ్. గ్రాసరీ ఐటెమ్స్‌ను నిమిషాల వ్యవధిలోనే అందిస్తున్నాయి. ఇక అమెజాన్ ప్రైమ్ లాంటి సేవలను ఎలాంటి వస్తువులనైనా ఒక రోజులో అందిస్తున్నాయి.అయితే కంపెనీ మధ్య నెలకొన్ని పోటీ నేపథ్యంలో కంపెనీలు వినియోగదారులను ఆకర్షించే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే తాజాగా ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ సరికొత్త ప్రయత్నానికి తెర తీసింది. వస్తువులను బుక్ చేసిన రోజే డెలివరీ చేసేందుకు ఫ్లిప్ కార్ట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 20 నగరాల్లో తొలుత ఈ సేవలను ప్రయోగాత్మకంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడతో పాటు అహ్మదాబాద్, బెంగళూరు, భువనేశ్వర్, కోయంబత్తూరు, చెన్నై, ఢిల్లీ, గువాహటి, ఇండోర్, జైపుర్, కోల్‌కతా, లఖ్‌నవూ, లుధియానా, ముంబయి, నాగ్‌పూర్, పుణె, పట్నా, రాయ్‌పుర్, సిలిగురి నగరాల్లో తొలుత ఈ సేవలను ప్రారంభించనున్నట్లు ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. కాలక్రమేణ ఈ సేవలను దేశమంతా విస్తరించేందుకు ఫ్లిప్‌కార్ట్ సన్నాహాలు చేస్తోంది. ఇక ఈ సేవలు ఎప్పటి నుంచి ప్రారంభమవుతాయన్న దానిపై ఇంకా ఎలాంటి తేదీ ప్రకటించలేదు.ఇదిలా ఉంటే మొబైల్స్, బుక్స్, ఎలక్ట్రానిక్స్ వంటి వస్తువులను బుక్ చేసిన రోజే కస్టమర్లకు అందించాలని ఫ్లిప్‌కార్ట్



లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అదే రోజు డెలివరీ పొందాలంటే కస్టమర్లు మధ్యాహ్నం ఒంటి గంటలోపే వస్తువులను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఆ రోజు అర్ధరాత్రి 12 గంటలలోపు వస్తువులు డెలివరీ చేస్తారు. ఒకవేళ మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత బుక్ చేసినట్లయితే మరుసటి రోజు డెలివరీ అవుతాయి.మరిన్ని బిజినెస్ వార్తల కోసం క్లిక్ చేయండి..

# టీమిండియాకు మరో ఎదురు దెబ్బ.. కోహ్లీ బాటలోనే జడేజా.. మిగతా టెస్టులకు



ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఓడిన టీమిండియాకు ఇప్పుడు స్టార్ ఆటగాళ్ల గాయాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. సిరీస్ ప్రారంభానికి ముందు, అనుభవజ్ఞుడైన పేసర్ మహ్మద్ షమీ గాయం కారణంగా టెస్ట్ సిరీస్‌కు దూరమయ్యాడు. అతనితో పాటు వెటరన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా తొలి రెండు టెస్టుల నుంచి వైదొలిగాడు టీమిండియాకు మరో ఎదురు దెబ్బ.. కోహ్లీ బాటలోనే జడేజా.. మిగతా టెస్టులకు కూడా..ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఓడిన టీమిండియాకు ఇప్పుడు స్టార్ ఆటగాళ్ల గాయాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. సిరీస్ ప్రారంభానికి ముందు, అనుభవజ్ఞుడైన పేసర్ మహ్మద్ షమీ గాయం కారణంగా టెస్ట్ సిరీస్‌కు దూరమయ్యాడు. అతనితో పాటు వెటరన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా తొలి రెండు టెస్టుల నుంచి వైదొలిగాడు. వీరిద్దరూ అందుబాటులో లేకపోవడంతో హైదరాబాద్ టెస్టులో టీమ్‌ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన కేఎల్ రాహుల్, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా రెండో టెస్టు మ్యాచ్‌కు గాయం కారణంగా తప్పుకున్నారు. అయితే గాయం నుంచి కోలుకునేందుకు ఎన్‌సీఏ బెంగళూరులో చేరిన జడేజా మూడో టెస్టుకు కూడా దూరం కావడం ఖాయమని చెబుతున్నారు. అతనితో పాటు విరాట్ కోహ్లి (విరాట్ కోహ్లి) కూడా మూడో టెస్టు ఆడటంపై అనుమానాలు ఉన్నాయి 4 నుంచి 8 వారాలు..భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్‌లో మూడో టెస్టు ప్రారంభం కానుంది. రెండో టెస్టుకు మూడో టెస్టుకు చాలా గ్యాప్ ఉంది. అందుకే మూడో టెస్టు నాటికి రాహుల్, జడేజా, కోహ్లీలు జట్టులోకి వస్తారని బీసీసీఐ భావించింది. కానీ ఇప్పుడు క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, రవీంద్ర జడేజా గాయం నయం కావడానికి 4 నుండి 8 వారాలు పడుతుందని తెలసిఇంది . అంటే జడేజా రెండో టెస్టుతో పాటు మూడో టెస్టుకు కూడా దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీని తర్వాత ఫిబ్రవరి 23 నుంచి రాంచీలో జరిగే నాలుగో టెస్టుకు జడేజా ఫిట్‌గా ఉంటాడని భావిస్తున్నారు. ప్రస్తుతం బీసీసీఐ ఇచ్చిన అప్‌డేట్‌లో రవీంద్ర జడేజా రెండో టెస్టుకు మాత్రమే దూరమైనట్లు సమాచారం. ఇక విరాట్ కోహ్లీ గురించి ఇంకా ఎటువంటి అప్‌డేట్ లేదు.ఇవి కూడా చదవండిరామ్ చరణ్‌తో నటించాలనుకుంటున్నారా?%=జ% 16 కోసం ట్యాలెంట్ హంట్%కుమారీ ఆంటీపై కేసు.. స్ట్రీట్ ఫుడ్ బిజినెస్ క్లోజ్.. కారణమిదేపద్మశ్రీ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించిన మెగాస్టార్ చిరంజీవివిరాట్ పై నో క్లారిటీ..వ్యక్తిగత కారణాలతో తొలి రెండు టెస్టుల నుంచి విరాట్ కోహ్లీ తప్పుకున్నాడు. అతని అందుబాటులో లేకపోవడంపై బీసీసీఐ పత్రికా ప్రకటన విడుదల చేసింది. వ్యక్తిగత కారణాల వల్ల కోహ్లీ మొదటి రెండు టెస్టులు ఆడడం లేదని మాత్రమే తెలిపింది. అలాగే మూడో మ్యాచ్‌లో విరాట్ ఆడతాడా లేదా అనే విషయంపై ఇంకా సమాచారం లేదు. ఆ మధ్య విరాట్ తల్లికి ఆరోగ్యం బాగోలేదని పుకార్లు వచ్చాయి. అయితే ఈ పుకార్లను కోహ్లీ సోదరుడు వికాస్ కోహ్లీ కొట్టిపారేశాడుకష్టాల్లో టీం ఇండియామొత్తానికి ప్రస్తుతం టీమ్ ఇండియా కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ కూడా విశాఖపట్నం టెస్టుకు దూరమయ్యాడు. ఇలాంటి పరిస్థితుల్లో శుక్రవారం నుంచి జరగనున్న మ్యాచ్‌లో యువ ఆటగాళ్ల బలంతో ఆ జట్టు పోటీపడనుంది. జట్టు బాధ్యత యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, శ్రేయాస్ అయ్యర్, కేఎస్ భరత్ వంటి యువ ఆటగాళ్లపై ఉంది. అయితే రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్, జస్ప్రీత్ బుమ్రాల అనుభవం జట్టుకు ఉపయోగపడుతుంది. కానీ హైదరాబాద్ టెస్టులో ఓటమి తర్వాత వైజాగ్ టెస్టులో మళ్లీ విన్నింగ్ ట్రాక్‌లోకి రావాలనే ఒత్తిడిలో టీమిండియా ఉంది. మరిన్ని క్రీడా వార్తల కోసం క్లిక్ చేయండి





## బాల్ బాయ్ నుంచి ఇంటర్నేషనల్ క్రికెటర్ దాకా'..

# సొంత గడ్డపై శ్రీకర్ భరత్‌కు ఘన సన్మానం

సొంత గడ్డపై తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనున్న భరత్‌కు వైజాగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా క్రికెట్ అసోషియేషన్ సభ్యుల్ భరత్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఇదే స్టేడియంలో బాల్ బాయ్ గా ఉన్న శ్రీకర్ భరత్ ఇప్పుడు అంతర్జాతీయ క్రికెటర్ అయ్యాడుబాల్ బాయ్ నుంచి ఇంటర్నేషనల్ క్రికెటర్ దాకా'.. సొంత గడ్డపై శ్రీకర్ భరత్‌కు ఘన సన్మానంటీమిండియా క్రికెటర్, తెలుగు తేజం శ్రీకర్ భరత్‌ను ఆంధ్రా క్రికెటర్ అసోసియేషన్ గురువారం (ఫిబ్రవరి 01) ఘనంగా సన్మానించింది. సొంత గడ్డపై తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనున్న భరత్‌కు వైజాగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా క్రికెట్ అసోషియేషన్ సభ్యుల్ భరత్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఇదే స్టేడియంలో బాల్ బాయ్ గా ఉన్న శ్రీకర్ భరత్ ఇప్పుడు అంతర్జాతీయ క్రికెటర్ అయ్యాడు. ఇది అతని విజయానికి దక్కిన గౌరవమని క్రికెట్ అసోసియేషన్ ప్రశంసించింది. శ్రీకర్ భరత్ క్రికెట్ ప్రయాణం వైజాగ్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ%−−%వీడీసీఏ స్టేడియంలోనే ప్రారంభమైంది. 2005లో బాల్ బాయ్‌గా ఎక్కడైతే పనిచేశాడో.. అదే స్టేడియంలో ఇప్పుడు అంతర్జాతీయ మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు. తద్వారా సొంతగడ్డపై టెస్టులో ఆడనున్న రెండో ఆంధ్ర ఆటగాడిగా భరత్ అరుదైన ఘనత అందుకున్నాడు. ఈ జాబితాలో భరత్ కంటే ముందు ఆంధ్ర దిగ్గజ ప్లేయర్ సీకే నాయుడు ఉన్నారు. ఎమ్మెస్కే ప్రసాద్, హనుమ విహారి భారత్ తరపున టెస్టుల్లో ఆడినప్పటికీ.. సొంతగడ్డపై ఆడే ఛాన్స్ మాత్రం రాలేదు.ఇవి కూడా చదవండిపద్మశ్రీ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించిన మెగాస్టార్ చిరంజీవిహైదరాబాద్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ 28 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌లో 1–0 ఆధిక్యంలో నిలిచింది. ఇప్పుడు ఈ సిరీస్‌లో రెండో మ్యాచ్ ఫిబ్రవరి 2న విశాఖపట్నంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో కచ్చితంగా విజయం సాధించాలని కృతనిశ్చయంతో ఉంది రోహిత్ సేన.రెండో టెస్టుకు టీమిండియా:రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యస్సావి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), ధ్రువ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా, సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సౌరభ్ కుమార్.టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టు:బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రాలీ, బెన్ డకెట్, రెహాన్ అహ్మద్, డేన్ లారెన్స్, జానీ బెయిర్‌స్టో (వికెట్ కీపర్), షోయబ్ బషీర్, బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), జేమ్స్ ఆండర్సన్, గస్ అట్కిన్సన్, టామ్ హార్ట్లీ, జాక్ లీచ్ , ఒల్లీ పోప్, జో రూట్, మార్క్ వుడ్.మరిన్ని క్రీడా వార్తల కోసం క్లిక్ చేయండి..




## నిర్మలమ్మ బడ్జెట్‌లో ఆదాయపన్ను వర్గాలకు

# లభించని ఊరట.. స్లాబ్‌లు యధాతథం

వచ్చే 5 ఏళ్లు అభివృద్ధికి స్వర్ణయుగం కానుందని.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తుందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టారు. అయితే, ఎంతో ఆశగా ఎదురుచూసిన ఆదాయపన్ను వర్గాలకు ఈ బడ్జెట్ లో ఊరట లభించలేదు.దీబఎస్త్రవ్% 2024: నిర్మలమ్మ బడ్జెట్‌లో ఆదాయపన్ను వర్గాలకు లభించని ఊరట.. స్లాబ్‌లు యధాతథం..%వచ్చే 5 ఏళ్లు అభివృద్ధికి స్వర్ణయుగం కానుందని.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తుందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టారు. అయితే, ఎంతో ఆశగా ఎదురుచూసిన ఆదాయపన్ను వర్గాలకు ఈ బడ్జెట్ లో ఊరట లభించలేదు. పన్ను స్లాబుల్లో ఎలాంటి మార్పులేదని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. రూ.7లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్నులేదని నిర్మలా సీతారామన్ తెలిపారు. గతంలో ఎలాంటి పన్నుల స్లాబులు ఉన్నాయో.. వాటినే అమలు చేయనున్నారు. ప్రత్యేక్ష, పరోక్ష పన్నుల్లో ఎలాంటి మార్పులు చేయలేదు.ప్రత్యక్ష పన్నుల వసూళ్లు మూడు రెట్లు పెరిగాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. పన్ను చెల్లింపుదారుల సొమ్మును దేశాభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు.కొత్త ఆదాయపు పన్ను స్లాబ్ లు.. ఇలా..రూ.3–6 లక్షల మధ్య ఆదాయంపై 5 శాతం పన్ను విధించబడుతుంది (సెక్షన్ 87%ూా% కింద పన్ను రాయితీ అందుబాటులో ఉంది)రూ. 6–9 లక్షల మధ్య ఆదాయంపై 10 శాతం పన్ను విధించబడుతుంది ( రూ. 7 లక్షల వరకు ఆదాయంపై సెక్షన్ 87%ూా% కింద పన్ను రాయితీ అందుబాటులో ఉంది)రూ. 9–12 లక్షల మధ్య ఆదాయానికి 15 శాతంరూ. 12–15 లక్షల మధ్య ఆదాయానికి 20 శాతంరూ.15 లక్షలు.. అంతకంటే ఎక్కువ ఆదాయం ఉంటే 30 శాతం పన్ను విధించనున్నారు.కొత్త పన్ను విధానంలో పన్ను రేట్లు అన్ని వర్గాల వ్యక్తులకు, సీనియర్ సిటిజన్‌లు, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు ఒకే విధంగా ఉంటాయి.పాత పన్ను స్లాబ్‌లుపాత పన్ను విధానంలో రూ. 2.5 వరకు ఆదాయం పన్ను నుండి మినహాయించబడింది.రూ. 2.5 నుండి రూ. 5 లక్షల మధ్య ఆదాయం పాత పన్ను విధానంలో 5 శాతం చొప్పున పన్ను విధించబడుతుంది.వ్యక్తిగత ఆదాయం రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పాత పాలనలో 20 శాతం చొప్పున పన్ను విధించబడుతుంది.పాత విధానంలో రూ. 10 లక్షలకు పైబడిన వ్యక్తిగత ఆదాయంపై 30 శాతం పన్ను విధించబడుతుంది.పాత పన్ను విధానంలో, ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి 60 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్‌లకు రూ. 3 లక్షల వరకు ఉంటుంది. కానీ 80 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి, 80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్‌లకు ? 5 లక్షల వరకు ఉంటుంది.

# ఒకే ఇంట్లో అక్క, చెల్లెళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 1 ...



స్టాఫ్ నర్స్ ఫలితాలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వాసులు ఏసుదాసు, సరోజినీ దంపతుల కుమార్తెలు అల్వాల్ కు చెందిన వి. నవరత్నకుమారి (అక్క), నాచారం కు చెందిన బండ నవితరావు (చెల్లి) స్టాఫ్ నర్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. కొద్ది రోజుల్లో వారు పోస్టుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు. అధికారుల చేతుల మీదుగా వీరు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అక్క చెల్లెల్లు మాట్లాడుతూ ఎంతో కష్టపడి తాము స్టాఫ్ నర్స్ పరీక్షలు రాశామని తమకు ఉద్యోగం రావడంతో చాలా ఆనందంగా ఉందని సంతోషం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు సమాజంలో గౌరవంగా తల ఎత్తుకొని తిరిగినప్పుడే పూలే, అంబేద్కర్ ఆశయాలను సాధించిన వారవుతారని బహుజన ఉద్యోగ సంఘాలు అక్క చెల్లెళ్లను అభినందించారు. ఉద్యోగం సంపాదించిన అక్కచెల్లెళ్లకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటన వివరాలులి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నేటి (తేదీ : 02–02–2024 శుక్రవారం)పర్యటన సందర్భంగా సమాచారం(1)ఉదయం 11:00 గంటలకు అన్నోజిగుడ మొబైల్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొంటరు.(2)మధ్యాహ్నం 12:00నిమిషాలకు రాయగిరిలో జిపి గార్డెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటరు.(3)ఇంద్రవెల్లిలో జరిగే పునర్నిర్మాణ సభలో పాల్గొంటారు అని ఒక్క ప్రకటనలో తెలిపారు.



## తొలిసారిగా పురుషులకు మాత్రమే బస్సు శుభవార్త చెప్పిన టిఎస్ఆర్టీసీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 01 :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ పురుషుల కోసం ప్రత్యేక బస్సులను నడిపించనున్నది.హైదరాబాద్ లో నేటి నుండి పురుషులకు ప్రత్యేక బస్సులను ఆర్టీసీ పైలట్ ప్రాజెక్టు కింద బస్సులను నడిపించాలని యోచిస్తోంది.ఎల్బీనగర్–ఇబ్రహీంపట్నం మధ్య ఒక్క బస్సును నడిపిస్తుంది. ఈ బస్సును పురుషులకు ప్రత్యేకగా తొలిసారి ప్రయత్నంలో బాగంగా ఉదయం: 8–30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4–30 గంటల వరకు బస్సులు నడిపిస్తుంది. వీటికి వచ్చే ప్రజల నుంచి స్పందనను అనుసరించి పురుషులకు ప్రత్యేక బస్సులను విస్తరించడంపైన నిర్ణయం తీసుకోనున్నట్లు ఆర్టీసీ యోచిస్తోంది.



## ప్రత్యేక అధికారుల పాలన లోకి గ్రామపంచాయతీలు - ఎంపీడీవో చంద్రశేఖర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఫిబ్రవరి 01(వార్త మిర్రర్): గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల ఎంపిక పూర్తయిందని పినపాక ఎంపీడీవో చంద్రశేఖర్ తెలియజేశారు. పినపాక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీల వారీగా నియమిస్తున్న ఆఫీసర్ల జాబితాను డీపీవో కు, కలెక్టర్ కు పంపించామని తెలియజేశారు. గురువారం అనగా ఫిబ్రవరి 1న సర్పంచ్ ల టర్మ్ పూర్తి అవడంతో స్పెషల్ ఆఫీసర్ల పాలనపై ప్రభుత్వం ఉత్తర్వులు అందజేసిందని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్లు ఫిబ్రవరి 2వ తేదీన కేటాయించిన జీపీల్లో వారు బాధ్యతలు చేపట్టనున్నారనని,ఇప్పటికే సర్పంచ్ ల నుంచి సెక్రటరీలు రికార్డులు స్వాధీనం చేసుకున్నారన్నారు. మొత్తం 23 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని పంచాయతీల్లో గెజిటెడ్ ఆఫీసర్లు మాత్రమే స్పెషల్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.



# కేంద్ర బడ్జెట్‌లో గుడ్ న్యూస్.. కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం నాడు మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. తన బడ్జెట్ ప్రసంగంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే కీలక ప్రకటనలు చేశారు. రూఫ్ టాప్ సోలార్ పాలసీ కింద కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నట్లు ప్రకటించారు ఆర్థిక మంత్రి. 2024 ఖజూఙ్‌వం%: కేంద్ర బడ్జెట్‌లో గుడ్ న్యూస్.. కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ూవీకేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం నాడు మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. తన బడ్జెట్ ప్రసంగంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే కీలక ప్రకటనలు చేశారు. రూఫ్ టాప్ సోలార్ పాలసీ కింద కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నట్లు ప్రకటించారు ఆర్థిక మంత్రి.విద్యుత్ బిల్లుల నుంచి విముక్తికి కొత్త సోలార్ పథకం ప్రకటించినట్లు చెప్పారు. అలాగే సొంత ఇళు ్లలేని తద్వారా బస్తీలు, నానో యూరియా తర్వాత పంటలకు నానో డీఏపీ కింద ఎరువు అందజేస్తామని ప్రకటించారు.